# వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 26, జనవరి 2025 | 16 పేజీలు


## రోడ్డు భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలి



16లో.. మంత్రి సురేఖ






## ఇప్పటికీ ఇచ్చింది ఏమి లేదు.. బీఆర్ఎస్

## ఇచ్చేదాక ఆగడం లేదు .. కాంగ్రెస్

మధ్యలో దిక్కు తోచని స్థితిలో సామాన్యుడు,
పోటీ పడి ప్రెస్ మీట్ లు తప్ప..
ప్రజలకు ఒరిగింది ఏమీ లేదు,
సభల పేరుతో ప్రభుత్వ కార్యాలయాల్లో కనపడని అధికారులు, కనీస అవసరాలకు దొరకని అధికారులు,
పైకి గ్రామ సభలు అంటూ వార్డుల చుట్టూ తిరుగుతున్న ప్రజాప్రతినిధులు

హన్మకొండ బ్యూరో, జనవరి 25,(ప్రభాత వార్త) : పోటీలు పడి ఒక్కరి కంటే ఇంకో క్కరు నువ్వు చేసింది ఏమి లేదు అని ఒక్కరు,చేసే దాక ఆగడం లేదు అని మరొకరు ,ప్రెస్ మీట్ పెడుతున్నారు. అస్సలు ఇప్పటికీ ఏమి రాక దిక్కుతోచని స్థితిలో మధ్యలో సామాన్యుడు నలుగుతున్నాడు. సభల పేరుతో ఒక్క ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల జాడ కనిపించలేదు. బిజీ బిజీ గా ప్రజా ప్రతినిధులు గ్రామ సభల్లో పాల్గొంటున్నారు. ఇవి ఏమి తెలియక ఆశతో ఎదురు చూస్తున్న సామాన్యుని పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఎవరో వచ్చి ఏమో చేస్తారని ఆశగా ఎదురు చూస్తున్న సామాన్యుని చూస్తే జలిగా ఉంది. హన్మకొండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్.. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసన సభ్యులు కే ఆర్ నాగరాజు మాట్లాడుతూ పదేళ్లలో ఒక్క వాగ్దానం నెరవేర్చలేని నేతలు ఇప్పుడు వరంగల్ అభివృద్ధి గురించి ..



2 లో..

## పోలీసులు ఎదుట లొంగిపోయిన మహిళా మావోయిస్టు

ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త: ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఐపిఎస్ పర్యవేక్షణలో ప్రభుత్వ నిషేదిత సి.పి.ఐ మావోయిస్టు పార్టీకి చెందిన భద్రాద్రి కొత్తగూడెం అల్లూరి సీతారామరాజు డివిజనల్ కమిటీకి చెందిన మణుగూరు ఏరియా కమిటీలోని మణుగూరు ఎల్జిఎస్ లో పనిచేసినటువంటి నిషేదిత సిపిఐ మావోయిస్టు పార్టీ మణుగూరు ఏరియా కమిటీకి చెందిన పార్టీ సభ్యురాలు శనివారం పోలీసుల ఎదుట లొంగిపోయారని ..



2లో

## ఛత్తీస్‌ఘడ్‌లో జరిగే పంచాయతీ ఎన్నికలను బహిష్కరించాలి

### గణతంత్ర దినోత్సవాన్ని బహిష్కరించండి

### సౌత్ సబ్‌జోనల్ బ్యూరో సమత

ములుగు క్రైం ప్రభాతవార్త : ఛత్తీస్‌ఘడ్‌లో జరిగే నకిలీ మూడంచెల పంచాయతీ ఎన్నికలను బహిష్కరించాలని మావోయిస్టు సౌత్ సబ్‌జోనల్ బ్యూరో సమత పేరిట శనివారం పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు.



2లో

## నకిలీ నోట్లను విక్రయిస్తున్న ముఠా అరెస్ట్



16లో..

ఒక లక్షకు నాలుగు రెట్లు అధికంగా నకిలీ నోట్లు అందజేస్తామని మోసం

నకిలీ నోట్ల విక్రయాలకు పాల్పడతున్న ఎనిమిది మంది ముఠా సభ్యులను అరెస్టు చేసిన కేయూసి పోలీసులు

వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝ

వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త

ఒక లక్షకు నాలుగు రెట్లు నకిలీ నోట్లు అధికంగా ఇస్తామని నమ్మబలికి మోసం చేస్తున్న ముఠాను వరంగల్ కేయూ పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుండి భారీ మొత్తంలో అసలు నోట్లు 38లక్షల 84వేల రూపాయలతో పాటు, 21లక్షల రూపాయల నకిలీ నోట్లు, నకిలీ నోట్ల ముద్రణకు అవరమైన తెల్లకాగితాలు, ఒక కారు, ఆటో,తొమ్మిది సెల్‌ఫోన్ల పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.




# ఇప్పటికీ ఇచ్చింది ఏమి లేదు.. బీ ఆర్ ఎస్ ఇచ్చేదాక ఆగడం లేదు.. కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి

మాట్లాడటం హాస్యాస్పదం.. పారదర్శకంగా పథకాల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది ..పార్టీలను చూడటం లేదు,వర్గాలను చూపడం లేదు..అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేస్తు న్న ని చెప్పిన నేతలు ఇప్పుడు ఎక్కడ పోయారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తొలి నాళ్ళ లోనే ప్రజల పక్షాన నిలబడి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నమని,నిజమైన అర్హులకు న్యాయం జరిగేలా సర్వేలు చేపట్టిన అమలుకు సిద్ధం అవుతున్నామని అన్నారు... రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రేషన్ కార్డ్ ల ప్రక్రియ,ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియలో ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని స్పష్టం చేశారు.పదేళ్ల అధికారంలో ఉన్న మీరు ఎందుకు రెండు పడకల ఇళ్లను అందించలేకపోయారని ప్రశ్నించారు.మీరున్న పదేళ్లలో ఎంతమందికి ఇళ్లు ఇచ్చారు,ఎంతమందికి రేషన్ కార్డులు ఇచ్చారు అని నిలదీశారు.ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారని అంటున్న బి ఆర్ ఎస్ నేతలకు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు 3 వ స్థానం కల్పించారు.రానున్న ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే ప్రజలు పట్టం కడుతారనేది జగమెరిగిన సత్యం అని పేర్కొన్నారు.సాక్షాత్తు నాటి ముఖ్యమంత్రి హోదాలో వరంగల్ నగరానికి వచ్చిన ప్రతి ఏటా వరంగల్ నగరని ఇస్తనన్న 300 కోట్ల నిధులు ఏమయ్యాయి.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేస్తానని ప్రగల్భలు పలికిన కెసిఆర్ ఇప్పుడు ఎక్కడ ఉన్నాడు.ఉనికిని చాటే ప్రక్రియ చేస్తున్న బిఆర్ఎస్ నేతలు రానున్న రోజుల్లో మీరు భూ స్థాపితం కావడం తథ్యం అని అన్నారు....

పారదర్శకంగా సర్వేలు జరుగుతున్నాయి.పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమం పథకం అందేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది... ప్రజలు మిమ్మల్ని తరిమికొట్టే సమయం ఆసన్నమైంది.మాజీలందరు పోలీసుల మీద నమ్మకం లేదు అనడం సిగ్గుచేటు.రైతు రుణమాఫీ రానివాళ్లకు మళ్లీ పునః పరిశీలన చేసి రైతులను ఆదుకోవాలని చూస్తున్నాం.రేషన్ కార్డ్,ఆరోగ్యశ్రీ కార్డ్,ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది.నిలకలేని మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న ప్రతిపక్ష పార్టీల నాయకులకు ప్రజలు తగిన బుద్ధి మళ్లీ చెప్తారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, నగర మేయర్ గుండు సుధారాణి, కూడ చైర్మన్ శ్రీ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ, ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హన్మకొండ బలసముద్రం లోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్...

మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ .. తెలంగాణా ప్రజలను మభ్యపెట్టి 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ మోసం చేసింది గ్రామ/వార్డ్ సభల పేరిట , దరఖాస్తుల పేరిట , సర్వే ల పేరిట కాలయాపన చేస్తోంది. గతంలో మన జిల్లాలో పనిచేసిన ఉన్నత అధికారిణి, పమేలా సత్పతి ,తెలీ, ఒక మహిళా అధికారి అని చూడకుండా దూషించడాన్ని మేము ఖండిస్తున్నాము. గాలిలో గెలిచిన మీరు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని..హామీలు నెరవేర్చమని అడిగితే కట్టేసి కొడుతాము అని బెదిరింపులకు దిగుతున్నారు.. 4,5 నెలల్లో జరబోయే స్థానిక ఎన్నికల్లో ఎవర్ని ఎవరు కోడతారో చూద్దాం ఇచ్చిన హామీలు అడిగితే కొడతాం అని అనడం ఎంత వరకు సమంజసం రైతుబంధు రైతు భీమా అడుగుతే కొడతారా ఇందిరమ్మ ఇల్లివ్వమని అడుగుతే కొడతారా మా మహిళలు 2,500 అడుగుతే కొడతారా 4000, 6000 పెన్షన్ అడిగితే కొడతారా అని ప్రశ్నించారు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ మన జిల్లా మంత్రి అయిన కొండా సురేఖ గ్రామ సభలకు హాజరు కాదు... గుమాస్తలను పెట్టుకొని వ్యవస్థను నడిపిస్తున్నారు. . మా వరంగల్ లో 2,3 షాపింగ్ మాల్స్ ని కూలగొట్టి ఆరంభ శూరత్వం ప్రదర్శించి...సెటిల్ మెంట్ అనంతరం మళ్ళీ ఆ షాపింగ్ కాంప్లెక్స్ లకు పరదాలు అడ్డ కట్టి నడిపిస్తున్నారు. వార్డు సభల్లో పాల్గొన్నది లేదు అభివృద్ధి ఆగిపోయింది, మేము తీసుకొచ్చిన నిధులకే కొబ్బరికాయలు కొడుతూ వారి పేరు చెప్పుకుంటున్నారు . మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య మాట్లాడుతూ.. ఖాజా పాషా అనే మహబూబ్ నగర్ రైతు ఆత్మహత్యతో...కాంగ్రెస్ పాలనలో 409 రైతు ఆత్మహత్యలు జరిగాయి... ఇవన్నీ రేవంత్ రెడ్డి చేసిన హత్యలు.. 15000 ల రైతు భరోసాను 12000 ల కి తీసుకొచ్చి....సంవత్సరం రైతు భరోసాను ఎగవేస్తున్నారు.. మా ఘనపూర్ లో...కడియం శ్రీహరి గ్రామసభల్లో పాల్గొనకుండా క్రికెట్ పోటీల్లో పాల్గొంటున్నారు. ప్రతి రైతుకు ఎకరానికి కాంగ్రెస్ ప్రభుత్వం 17500 ఇప్పటికే బాకీ పడింది. రైతు కూలీలకు ఇస్తామన్న 12 వేలల్లో కోత పెడుతున్నారు కౌలు రైతుల సంగతే మర్చిపోయారు బోనస్ బోగస్ అయింది. రుణమాఫీ 30, 40 శాతానికి మించలేదు కోతలు, బోగస్ మాటలతోనే ప్రభుత్వం నడుస్తోంది మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ .. గత వారం రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న గ్రామ సభలు పూర్తిగా అట్టర్ ఫ్లాప్ అయ్యాయి .. ఈ రాష్ట్రంలో ఒక్క లబ్దిదారుణ్ణి ఈ రోజుకూ సెలెక్ట్ చేయలేదు... మంత్రులు ఎమ్మెల్యే లు ఎన్ని గ్రామసభల్లో పాల్గొన్నారో జిల్లా కలెక్టర్లు ప్రకటించాలి .. నర్సంపేట లో పోలీస్ స్టేషన్ ఎదుట మాజీ కౌన్సిలర్ ని కొడితే.. గంటల తరబడి న్యాయం కోసం ఎదురుచూస్తే పోలీస్ వారు న్యాయం చేయలేదు.. తిరిగి బాధితులపైనే కేసులు పెట్టారు ...మీ ఇంటెలిజెన్స్ వ్యవస్థ విఫలమైంది పోలీసు పాలన నడుస్తోంది వరంగల్ సీపీ అంటే గౌరవం వున్నది... ఎమ్మెల్యే లకి ఏ కె 47 లని ఇస్తూ 2+2 గన్ మెన్స్ ని ఎలా ఇస్తారు...సీపీ వరంగల్ ఈ అంశం మీద దృష్టి పెట్టాలి తుపాకులతో తిరుగుతూ కొందరు ప్రజలను ఆందోళనకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ .. స్థానిక ఎన్నికల కోసం...ప్రజలను మోసం చేయడం కోసం మాత్రమే గ్రామసభలు జరిగాయి .. ఈ ప్రభుత్వం ఏ ఒక్క మాట మీద నిలబడలేదు... దావోస్ సింగపూర్ పోయి..ఇప్పుడు లక్ష కోట్లు..పోయిన సారి 40 వేల కోట్లు తెచ్చాము అన్నారు అవి ఎక్కడికి పోయాయి...సిగ్గులేని రేవంత్ రెడ్డి మీ ఇంటి పక్కనే కదా మేఘా కృష్ణా రెడ్డి ఉండేది.. పోలీస్ వాళ్ళని కార్యకర్తలు లాగా వాడుకుంటున్నారు...వాళ్ళతో తప్పుడు కేసులు పెట్టిస్తున్నారు.. అధికారులు గుర్తుపెట్టుకోవాలి రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

## ఛత్తీస్‌ఘడ్‌లో జరిగే పంచాయతీ
# ఎన్నికలను బహిష్కరించాలి

మొదటిపేజీ తరువాయి

ఛత్తీస్‌ఘడ్‌లో గ్రామ జనపత్ జిల్లా పరిషత్ నగర పంచాయతీ మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్‌లో ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వం సమాయత్తం అవుతుందని, ఈ ఎన్నికలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, విద్యార్థులు బహిష్కరించాలని ఆమె లేఖలో పేర్కొన్నారు. గత ఎన్నికల్లో రిగ్గింగ్ చేసి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రజల్లో భాజపాపై తీవ్ర వ్యతిరేకత ఉన్నప్పటికి ఈవీఎం మిషన్‌లను ఉపయోగించి మోసపూరితంగా గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత కొత్త పారిశ్రామిక, మైనింగ్ విధానాలను తీసుకువచ్చి కార్పొరేట్లకు ధారాదత్తం చేసేందుకు పూనుకుందని అన్నారు. దండకారణంలోని ఉన్న సహజ వనరులను ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు కంపెనీలకు ధారాదత్తం చేస్తుందని విమర్శించారు. పారిశ్రామిక వేత్తల కోసం విద్యుత్, ఉచిత నీటి సరఫరా, క్యాపిటల్ గ్రాండ్ స్టాంప్ డ్యూటీ మాఫీ, ప్రాజెక్ట్ కాస్ట్ క్యాపిటల్ గ్రాంట్, చౌకధరలకు భూమి ఇవ్వడం, అన్ని శాఖలకు సింగిల్‌విండోలో అనుమతులు ఇవ్వడం తదితర నిబంధనలను పూర్తిగా సడలించిందని, కొత్త మైనింగ్ పాలసీ ద్వారా బొగ్గు, ఇనుము, బాంగనీస్, లిథియం, వంటి ఖనిజాలను అధాని, అంబానీ కంపెనీలకు అప్పజెప్పేందుకు సిద్ధపడిందని అన్నారు. కొత్త విద్య, విధానం ప్రకారం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు రద్దు కానున్నాయని, విద్యావ్యవస్థ మొత్తం ప్రైవేటు కంపెనీల చేతిలోకి వెళ్తుందని, తద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు విద్య ఖరీదై పోతుందని అన్నారు. అందుకే ఛత్తీస్‌ఘడ్‌లో లక్షలాది మంది విద్యార్థులు చదువులకు స్వస్తి పలుకుతున్నారని అన్నారు. మరోవైపు రియలేస్టేట్ వ్యాపారం చేస్తున్న బడా కంపెనీలు భూములు లాక్కొని అపార్టుమెంట్‌లు నిర్మించి అమ్ముకుంటున్నారని, అందువలన మధ్యతరగతి ప్రజలకు ఇండ్లు దొరకడం కష్టంగా మారిందని అన్నారు. విష్ణుదేవ్‌సాయి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజలపై అణచివేత జరుగుతుందని విమర్శించారు. రైతులకు అందాల్సిన మద్దతు ధర బోనస్‌సైతం అందించడంలో విఫలమైందని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ఫిబ్రవరి నెలలో జరిగే అన్ని రకాల ఎన్నికలను పరిష్కరించాలనే పిలుపునిచ్చారు.

### గణతంత్ర దినోత్సవాన్ని బహిష్కరించండి

నకిలీ 75వ గణతంత్ర దినోత్సవాన్ని బహిష్కరించాలని, రాజ్యాంగం దినోత్సవం పేరుతో బీజేపీ ప్రభుత్వం డ్రామాలు చేస్తుందని మద్దతు ధర డిమాండ్ చేస్తూ ఉద్యమిస్తున్న యూనైటెడ్ కిసాన్ మోర్చాకు ప్రజలందరూ మద్దతు తెలుపుతూ గణతంత్ర దినోత్సవాన్ని బహిష్కరించాలన్నారు. నిజమైన స్వాతంత్ర్యం, మరియు సమానత్వ సమాజం కోసం పోరాటాన్ని ఉధృతం చేస్తామని పిలుపునిచ్చారు. కార్పొరేటీకరణ, సైనికీకరణ యుద్ధాన్ని ఉపయోగించుకుని ఛత్తీస్‌ఘడ్, జార్ఖండ్, ఒడిస్సా, మధ్యప్రదేశ్, రాష్ట్రాల్లోని గిరిజన ప్రాంతాల్లో ఉన్న ఖనిజ సంపదను దోచుకునేందుకు పాల్పడుతుందని బీజేపీ ఒక దేశ ప్రజలకు ప్రమాదకరమైన ఉగ్రవాదిగా నిలిచిందని, బీజేపీ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నేడు జరిగే గణతంత్ర దినోత్సవాన్ని వ్యతిరేకించాలని మావోయిస్టు సౌత్‌సబ్‌జోనల్ బ్యూరో సమత పేరుతో పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు.

## పోలీసులు ఎదుట లొంగిపోయిన
# మహిళ మావోయిస్టు

మొదటిపేజీ తరువాయి



ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం, ఉసూర్ పిఎస్ పరిధిలోని మల్లంపేట గ్రామానికి చెందిన పార్టీ సభ్యురాలు మడవి మంగ్లీ నవ్య(26), మహేష్ బాబాసాహెబ్, ఓఎస్డి ములుగు ఎదుట లొంగిపోవడం జరిగింది.లొంగిపోయిన మడవి.మంగ్లీ తన చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయింది.మల్లంపేట గ్రామం దండకారణ్యంలో ఉండటం వలన కొరగుట్ట గ్రామానికి చెందిన బోటి అనే మిలిషియా కమాండర్ ప్రోత్సాహంతో ఈమే మిలీషియా సభ్యురాలిగా పార్టీలో చేరి 2018 జనవరి నుండి 2019 జూలై వరకు అక్కడ మిలీషియా సభ్యురాలిగా పనిచేయటం జరిగింది. తర్వాత 2019 సెప్టెంబర్ నెలలో అప్పటి తెలంగాణ రాష్ట్ర కమిటీ సెక్రటరీ అయినటువంటి యాప నారాయణ హరి భూషణ్, గార్డ్ అయినటువంటి చందు శీను ప్రోత్సాహంతో ఈమె మణుగూరు ఎల్జీఎస్ లో చేరి కుంజా వీరయ్య లచ్చన్న ఆధ్వర్యంలో పనిచేసింది. పార్టీలో పని చేసే సమయంలో 2023 సంవత్సరంలో ఏర్రల్ రాజేష్ అనే చర్ల దళ కమాండర్ ని పార్టీ అనుమతితో వివాహం చేసుకున్నది. ఇతను అదే సంవత్సరం మే లో పుట్టపాడు అటవీ ప్రాంతంలో జరిగిన పోలీస్ ఎదురుకాల్పులలో రాజేష్, దేవాళ్ అనే దళ సభ్యుడు చనిపోయారు.2024 సెప్టెంబర్ నెలలో ఈమే పని చేసే మణుగూరు ఎల్జీఎస్ ఇంచార్జి కుంజా వీరయ్య లచ్చన్న, అతని బృందం కరకగూడెం అటవీ ప్రాంతం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వద్ద జరిగిన పోలీస్ ఎదురు కాల్పులలో చనిపోవడం జరిగింది. ఆ సమయంలో ఈమే ఛత్తీస్ గడ్ రాష్ట్రములో ఉందని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.2018 మార్చి నెలలో పుసుగుప్ప గ్రామానికి చెందిన భరత్, చిన్న ఉట్లపల్లికి చెందిన రఘు ఇద్దరినీ పోలీస్ ఇన్ఫార్మర్స్ అని హత్య చేసిన ఘటన,2021 ఏప్రిల్ నెలలో బీజపూర్ జిల్లా టేకులగుర్రా గ్రామం వద్ద మావోయిస్టులు మాటు వేసి పోలీసుల పై దాడి చేసిన ఘటనలో పాల్గొన్నది.ఈ ఘటనలో బీజాపూర్ కి చెందిన డిఆర్జి, సిఆర్పిఎఫ్ 24 మంది పోలీసులు చనిపోయినారు. తరువాత వారి వద్ద ఉన్న ఆయుధాలు అపహరించడం జరిగిందని తెలియజేశారు.ఈమె పార్టీలో పనిచేసినటువంటి సమయంలో పైన పేర్కొన్న ఘటనలలో పాల్గొన్నదని పోలీసులు తెలిపారు.ప్రస్తుత సమాజంలో సిపిఐ (మావోయిస్ట్) పార్టీ సిద్ధాంతాలకు చోటులేదని, అది గమ్యం లేని అర్థరహిత పోరాటంగా భావించి తన కుటుంబంతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని భావించి ములుగు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగిందని,ఈ సందర్భంగా అజ్ఞాతంలో పనిచేస్తున్న మిగతా మావోయిస్ట్ పార్టీ నాయకులు, పార్టీ సభ్యులు ములుగు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోవాలని విజ్ఞప్తి చేయడం జరుగుతున్నదని, లొంగిపోయిన వారికి రివార్డ్ తో పాటు,ప్రభుత్వపరంగా పునరావాసం కలిపించి, వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని ములుగు జిల్లా ఎస్పీ డా.శబరీష్ ఐపిఎస్ తెలియజేశారు.

# గుడుంబా స్థావరాలపై దాడులు

**మహబూబాబాద్,జనవరి25,ప్రభాతవార్త:**
వరంగల్ డిప్యూటి కమిషనర్ అంజన్‌రావు, మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి బి.కిరణ్‌ల ఆదేశాల మేరకు మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో శీతలతండా, చిన్న లింగ్యతండా, వేంనూరు గ్రామాల్లో ఎక్సైజ్ స్టేషన్, డిటిఎఫ్ ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ముగ్గురిపై కేసులు నమోదు చేసి 25లీటర్ల సారాయి, 300లీటర్ల బెల్లం పానకం, 130కిలోల బెల్లం, 15కిలోల పటికను స్వాదీనం చేసుకున్నారు. ముద్దాయిలు అజ్మీర రాము, అజ్మీర స్వరూప, అజ్మీర లాల్‌సింగ్, అజ్మీరా బిచ్చాలి, భూక్య ఉమలపై కేసు నమోదు చేసి తహశీల్దారు ఎదుట బైండోవర్ చేశారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిఐలు జి.చిరంజీవి, సిహెచ్. నాగేశ్వర్‌రావు, ఎస్సైలు జి.చంద్రశేఖర్, జి.మౌనిక, ఆర్.కిరిటి, సిబ్బంది పాల్గొన్నారు.



**-సారాయి రవాణాదారులకు 60వేల జరిమానా:**
మున్సిపాలిటి పరిధిలోని బాబునాయక్‌తండాకు చెందిన బానోత్ కృష్ణ, తేజావత్ నరేష్‌లు గతంలో సారాయి రవాణా చేస్తుండగా పట్టుబడగా వారిపై కేసు నమోదు చేసి తహశీల్దారు ఎదుట బైండోవర్ చేశారు. శనివారం మరల సారాయితో పట్టుబడగా వారిపై కేసు నమోదు చేసి మహబూబాబాద్ తహశీల్దారు భగవాన్‌రెడ్డి ఎదుట హాజరుపర్చగా వారికి ఒక్కొక్కరికి రూ.30వేల చొప్పున జరిమాన విధించగా వారు చెల్లించినట్లు మహబూబాబాద్ ఎక్సైజ్ సిఐ చిరంజీవి తెలిపారు.

## బయ్యారం డిప్యూటి తహశీల్దారుగా సునిల్

**బయ్యారం,జనవరి25,ప్రభాతవార్త:**



బయ్యారం మండలంలో గత కొన్ని నెలల క్రితం ఆకుల రవి బదిలీపై వెళ్లగా వారి స్థానంలో మహబూబాబాద్ కలెక్టరేట్‌లో పనిచేస్తున్న సునిల్ బయ్యారం డిప్యూటి తహశీల్దారుగా బదిలిపై శనివారం వచ్చినట్లు తహశీల్దారు కార్యాలయ సిబ్బంది తెలిపారు. అధికారులు బయ్యారం డిటిగా బాధ్యతలు ఇచ్చినా పనిమాత్రం మహబూబాబాద్ కలెక్టరేట్ కార్యాలయంలో డిప్యూటేషన్‌పై వెళ్తున్నట్లు సమాచారం. గతంలో డిటిగా పనిచేసి వెళ్లిన ఆకుల రవి ఇనుగుర్తి మండల డిటీగా బదిలలీపై వెళ్లి సుమారుగా సంవత్సరం కావోస్తున్నా ఆ స్థానంలో ఇన్నాళ్లు ఎవరు రాకపోవడంతో విద్యార్థులు, స్థానికులు సర్టిఫికెట్‌ల కోసం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తహశీల్దారు కార్యాలయంలో డిప్యూటి తహశీల్దారుగా అధికారులు బాధ్యతలు ఇచ్చినా నామ మాత్రపు సేవలతోనే సరిపెట్టుకునే అవకాశం ఉండోచ్చనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

**-తొర్రూరు ఆర్డివో గణేష్**

**మరిపెడ,జనవరి25,ప్రభాతవార్త:**



విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అప్పుడే భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాన్ని చేరుకోవచ్చని తొర్రూరు డివిజనల్ అధికారి గుంటుపల్లి గణేష్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని ఆడిటోరియంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంఈవో అనితాదేవి ఆధ్వర్యంలో డోర్నకల్ నియోజకవర్గంలోని ఏడు మండలాల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కురవి మండలం రాజోలు జెడ్పిహెచ్ఎస్ పాఠశాల నుండి జి.రషిత, డి.శివ ప్రథమ స్థానంలోనూ, డోర్నకల్ మండలం నుండి బి.లక్ష్మిప్రసన్న, మరిపెడ మండలం నుండి పి.హర్షవర్ధన్ ద్వితీయస్థానంలోనూ మరిపెడ సెయింట్ ఆగస్టిన్ పాఠశాల నుండి ఎస్.నమృత, గ్లోబల్ స్కూల్ నుండి భవ్యశ్రీ తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. వకృత్వ పోటీల్లో కురవి మండలం మోద్గులగూడెం జెడ్పిహెచ్ఎస్ నుండి వేదవ్యాస్, మరిపెడ మోడల్ స్కూల్ నుండి సమీన్, గురుకుల పాఠశాల నుండి డి.వరుణ్ ద్వితీయ స్థానంలోనూ, మరిపెడ గ్లోబల్ కేరల మోడల్ స్కూల్ నుండి నిత్య, సెయింట్ అగస్టిన్ పాఠశాల నుండి టి.వైష్ణవి తృతీయస్థానంలో నిలిచారు. వీరికి బహుమతులతో పాటు సర్టిఫికెట్‌లను తొర్రూరు ఆర్డివో గణేష్, మరిపెడ తహశీల్దారు దొడ్డారపు సైదులు, ఎంఈవో అనితాదేవితో కలసి ప్రధానం చేశారు. రామ్మోహన్, శ్రీశైలం, సామ్సంగ్, సీఆర్‌పిలు పాల్గొన్నారు.

## ఉత్తమ బిఎల్‌ఓ అవార్డు అందుకున్న సంపూర్ణ

**మరిపెడ,జనవరి25,ప్రభాతవార్త:**
మండలంలోని అబ్బాయిపాలెం గ్రామానికి చెందిన అంగన్వాడి టీచర్ బెస్త సంపూర్ణ ఉత్తమ బిఎల్‌ఓగా అవార్డు అందుకుంది. 15వ జాతీయ ఓటర్స్‌డే సందర్భంగా శనివారం హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో సంపూర్ణ రాష్ట్ర ఉత్తమ బిఎల్‌ఓగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మండల బిఎల్‌ఓలతో పాటు గ్రామస్థులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



## ఓటు ప్రాధాన్యతను తెలుసుకోవాలి

**-తొర్రూరు ఆర్డివో గణేష్**

**మరిపెడ,జనవరి25,ప్రభాతవార్త:**



ప్రజలకు ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ఓటు ప్రాధాన్యతను తెలుసుకొని సరైన వ్యక్తికి ఎన్నికల్లో ఓటు వేయాలని తొర్రూరు ఆర్డివో జి.గణేష్ అన్నారు. శనివారం మున్సిపాలిటి కేంద్రంలోని తహశీల్దారు సైదులు ఆధ్వర్యంలో 15వ అంతర్జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటుహక్కు ప్రాధాన్యతపై విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొత్త ఓటర్లకు స్వాగతం పలుకుతూ బొకే, శాలువాతో సన్మానించారు. విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించి పోటీల్లో గెలుపొందిన శ్రావణి, మహేశ్వరి, అనిత, కృష్ణవేణి, శ్రీజ లకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన యువతీ యువకులు విదిగా ఓటుహక్కును నమోదు చేసుకోవాలన్నారు. ఎన్నికల్లో సరైన వ్యక్తికి ఓటు వేసి ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో అనితాదేవి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శరత్‌కుమార్, బిఎల్‌వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఐక్యతతోనే ఆర్ధిక స్వాలంభన సాధ్యం

**మరిపెడ,జనవరి25,ప్రభాతవార్త:**



మహిళల సమిష్టి కృషితోనే ఆర్ధిక స్వాలంభన సాదించుకోవచ్చని ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ తెలిపారు. శనివారం మండలంలోని అబ్బాయిపాలెం, గిరిపురం, వెంకంపాడు, బావోజిగూడెం గ్రామాల్లో పర్యటించి ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పొదుపు సంఘాల ఏర్పాటు, నిర్వహణ, పొదుపు సంఘాల పనితీరు, సంస్థ కార్యక్రమాలను పరిశీలించి పలువురి నాయకులకు సంస్థ ఆధ్వర్యంలో చేయబోయే పలు సేవా కార్యక్రమాలపై దిశా నిర్ధేశం చేశారు. ఈ కార్యక్రమంలో సమితి తొర్రూరు క్లస్టర్ కోఆర్డినేటర్ ఐనాల పరుశురాములు, చెడుపాక వెంకన్న, జినక సువార్త, తప్పెట్ల సతీష్, రాధ, మల్లయ్య, కృష్ణమూర్తి, కరుణాకర్, రాములు, రామకృష్ణ, వంశీ, శ్రీను, వెంకటమ్మ, లచ్చయ్య, సైదులు పాల్గొన్నారు.

## బాంబ్ స్క్వాడ్ తనిఖీలు

**మహబూబాబాద్,జనవరి25,ప్రభాతవార్త:**



గణతంత్ర దినోత్సవాన్ని పురష్కరించుకొని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ ఆదేశాల మేరకు శనివారం టౌన్ సిఐ దేవెందర్ ఆధ్వర్యంలో బాంబ్ స్క్వాడ్ తనిఖిలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని రైల్వేస్టేషన్, బస్టాండ్, ముఖ్య కూడళ్లలో ఈ తనిఖిలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, బాంబ్‌స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటుహక్కుపై అవగాహన

**బయ్యారం,జనవరి25,ప్రభాతవార్త:**



బయ్యారం మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నరేందర్ రాజు పాల్గొని మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగం, విలువల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులచే ఓటర్‌లచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పివో సంతోష్, అద్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై సిసిఎస్ పోలీసుల దాడులు

**రూ 97 350 స్వాధీనం,**

**9 మంది పై కేసు నమోదు.**

**చిట్యాల జనవరి 25 ప్రభాత వార్త :**
మండలంలోని తిరుమలాపురం గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో జరుగుతున్న పేకాట స్థావరాలపై సిసిఎస్ పోలీసులు దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. 9 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు. వారి వద్ద నుండి రూ 97 350 స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం . ఈ దాడులు సి సి ఎస్ సి ఐ ఆధ్వర్యంలో జరిగినట్లు తెలుస్తోంది. ఈ సంఘటన వివరాలు తెలియాల్సి ంది.




# ప్రజల ఆరోగ్య విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు

**శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శీను బాబు**

**శ్రీపాద ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన శ్రీను బాబు..**

*పలిమెల, జనవరి 25, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గం పలిమెల మండలంలోనీ పలిమెల ప్రభుత్వ పాఠశాలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్, దివంగత నేత దుద్దిళ్ళ శ్రీపాద రావు స్మారకార్థం చక్రవర్తి హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీ పద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీను బాబు పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు వైద్య శిభిరాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని శ్రీనుబాబు అన్నారు. ఆరోగ్యం విషయంలో ఎలాంటి ఇబ్బంది ఉన్న దృష్టికి తీసుకురావాలని, ప్రజల ఆరోగ్యం విషయంలో పార్టీలకు అతీతంగా కలిసి పనిచేస్తామని, ప్రజల ఆరోగ్య విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా తెలిపారు. వైద్య శిభిరంకి వచ్చిన డాక్టర్లు, చక్రవర్తి హాస్పిటల్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మెడికల్ క్యాంపుకు వచ్చిన ప్రజలందరూ ఈ సదుపా యాన్ని వినియోగించుకోవాలనీ అన్నారు.

## కాటారంలో ఘనంగా జాతీయ ఓటర్స్ డే ర్యాలీ

*కాటారం, జనవరి 25, ప్రభాతవార్త*



జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహిం చారు. మండల తహసిల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. తహసిల్దార్ కార్యాలయం నుంచి గారేపల్లి అంబేద్కర్ కూడలి వరకు ప్లకార్డులు చేత భూని నినాదాలు చేస్తూ, ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం మానవహారంగా ఏర్పడ్డారు. ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆర్.నాగరాజు తో పాటు మండల పరిషత్ అభివృద్ధి అధికారి అడ్డూరి బాబు, మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి, కాటారం పంచాయతీ కార్యదర్శి షఫీర్ ఖాన్ తో పాటు పలు గ్రామపంచాయతీల కార్యదర్శులు, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 10 క్వింటాల్లా పిడిఎస్ రైస్ పట్టివేత

*మహదేవపూర్, జనవరి 25, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంకేంద్రం గుండా అక్రమంగా తలిస్తున్న 10 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీన పరుచుకున్నట్లు మహదేవ్పూర్ ఎస్సై పవన్ కుమార్ శనివారం తెలిపారు. సిరివంచకు చెందిన జనగం సడవలి , ఎస్డి వకీల్ అనే వ్యక్తులు బొలెరో వాహనంలో అక్రమంగా బియ్యాన్ని తరలిస్తున్న పిడియస్ బియ్యంను సమాచారం మేరకు మండల కేంద్రంలో తనిఖీలు నిర్వహించి పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించిన్నట్లు తెలిపారు. నిందితులపై 6ఏ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పవన్ కుమార్ తెలిపారు.

## ముగిసిన లారీల సమ్మె

**బొగ్గు రవాణా యధాతదం**

**టన్నుకు రూ. 60 పెంపుకు అంగీకారం**

*కోల్‌బెల్ట్, జనవరి25, ప్రభాతవార్త*

లారీ ఓనర్స్, కోల్ ట్రాన్స్‌పోర్ట్ యజమానులకు మధ్య జరిగిన ఒప్పందంతో 15 రోజుల అనంతరం ఎట్టకేలకు బొగ్గు రవాణా మొదలైంది. పెరిగిన ధరలతో పాటు ఇతర ఖర్చులు పెరిగిన క్రమంలో కోల్ ట్రాన్స్‌పోర్టర్‌లు ధర పెంచాలని కోరుతూ గత 15 రోజుల నుండి సమ్మె చేపట్టారు. ఈ విషయంలో భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు చొరవ చూపి ఇరు వర్గాల మధ్య సమావేశంను ఏర్పాటు చేయగా టన్నుకు రూ. 60 రవాణ ఖర్చు పెంచుటకు అంగీకారం తెలిపారు. దీంతో శుక్రవారం సాయంత్రం నుండి బొగ్గు రవాణా తిరిగి మళ్లీ మొదలైంది. ఈ ఒప్పందం కార్యక్రమంలో లారీ అసోసియేషన్ అధ్యక్షులు మేకల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి అన్వర్‌పాష, కోశాధికారి తిరుపతిరావు, సహాయ కార్యదర్శి రమేష్, కౌటం సురేందర్, కోల్ ట్రాన్స్‌పోర్టర్ అసోసియేషన్ అధ్యక్షులు సిరుప అనిల్, కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, నాయకులు చెరుకుతోట శ్రీరాములు, సేనాపతి తదితరులు పాల్గొన్నారు.

## ఓటుహక్కు వజ్రాయుధం లాంటిది

*గార్ల, జనవరి25 ప్రభాతవార్త:*



ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వజ్రాయుధం లాంటిదని అర్హులైన యువతి, యువకులు ఓటుహక్కును కలిగి ఉండాలని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజు అన్నారు. జాతీయ ఓటరు ధినోత్సవం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఓటరుదినోత్సవానిన ఘనంగా నిర్వహించి విద్యార్థులకు ఓటుహక్కు ఎలా ఉపయోగ పడుతుందో ఓటుపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు న్యాయకార్య నిర్వహక వ్యవస్థల కంటే శక్తివంతమైందని, విలువలతో కూడిన నాయకులను ఓట్టుద్వారా ఎన్నుకొని దేశానికి అందిస్తామన్నారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి యువతి యువకులు ఓటుహక్కును పొందవచ్చుని, ప్రతియువత ఓటుహక్కును కలిగిఉండాలని తద్వారా నిజమైన నాయకుడి ఎన్నుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో అద్యాపకులు నాగూర్, డాక్టర్ ఎం. రామ్మోహన్‌రావు, డాక్టర్ డి.చార్లీ, బి.పున్నంచందర్, డాక్టర్ సుందరయ్య, కె.శ్రీనివాస్, ఎం.వీరన్న, బోధనేతర సిబ్బంది అరుణ్, రషీద్, హరికృష్ణ, పద్మ, విద్యార్థులు, తదితరులున్నారు.

## పార్టిలకు అతీతంగా అర్హులందరికి సంక్షేమపథకాలు అందేలా చర్యలు చేపట్టాలి

*గార్ల, జనవరి25 ప్రభాతవార్త:*

రాష్ట్రంలో రాష్ట్రప్రభుత్వం అమలు చేయనున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా చర్యలు చేపట్టాలని భారతయ జనతాపార్టి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు గుండెబోయిన నాగమణి డిమాండ్ చేశారు. అర్హులకు పథకాలు సక్రమంగా అందాలని డిమాండ్ చేస్తూ బిజెపిపాఇర్ట ఆద్వర్యంలో నాయకులతో కలిసి ఎంపిడిఓకు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు అమలు చేయనున్న ప్రభుత్వ సంక్షేమపథకాలు ఇంధిరమ్మ ఇండ్లు, ఇంధిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసా, రేషన్‌కార్డులు, వంటి పథకాల ఎంపికలో ఇంధిరమ్మ కమిటిలు ఏకపక్ష నిర్ణయం తీసుకోరాదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిరుపేదల కోసం ఇండ్లు నిర్మించాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్రంలో 3లక్షల ఇండ్లు మంజూరు చేశారన్నారు. ఇంధిరమ్మ కమిటిలు పార్టినాయకులు సూచించిన వారికి మంజూరు చేయడం సరికాదని, పార్టిలకు అతీతంగా అర్హులందరికి సంక్షేమపథకాలు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పార్టి మండల జనరల్ సెక్రటరి గుగులోత్ దేవానాయక్, మండల గిరిజన మోర్చా అధ్యక్షులు వాంకుడోత్ వీర్యానాయక్, వీరన్న, రాంబాబు, రాజు, రమేష్, ప్రదీప్, తదితరులున్నారు.



## ఘనంగా టిఎస్ ఏటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

*గార్ల, జనవరి25 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ టీచర్స్ ఫెడరెషన్ (ఏటిఎఫ్) ఆద్వర్యంలో మండల కేంద్రంలో క్యాలెండర్ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక విద్యావనరుల కేంద్రం ఆవరణంలో సంఘం ఆద్వర్వంలో ఏర్పాటు చేసిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మండల విద్యాధికారి మంకిడి వీరభద్రరావు పాల్గొని ఆవిష్కరించారు. సంఘం బాధ్యులు మోకాళ్ళ రామచంద్రు, మండల అద్యక్షులు జబ్బా వీరస్వామి, ప్రధానకార్యదర్శి కబ్బాకుల వెంకన్న, ప్రచార కార్యదర్శి గుండెబోయిన వీరభద్రం, సారంగపాణి, సీతంపేట మాజీ ఎంపిటిసి గుండెబోయిన నాగమణి, ఎట్టి రాముదొర, మహిళా కార్యదర్శి ఉండం శోభారాణి, అన్నపూర్ణ, ముత్తమ్మ, తదితరులున్నారు.

## పూర్వవిద్యార్థుల ఆర్థికచేయూత

*గార్ల, జనవరి25 ప్రభాతవార్త:*



ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న మహిళా కుటుంబానికి 1994-95 విద్యాసంవత్సర 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆర్థిక చేయూత నందించారు. కొంతకాలం క్రితం మండల కేంద్రంలోని పుట్టకోట బజారుకు చెందిన గాజుల మాధురి ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది అనంతరం కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని విషయాన్ని పూర్వ విద్యార్థులు తెలుసుకున్నారు. పూర్వవిద్యార్థులు కలిసి శనివారం ఆమే సొంతనివాసంలో సందర్శించి ఆమే కుటుంబానికి 10,000 రూపాయల నగదును అందించి మానవత్వాన్ని నిరూపించారు. ఈసందర్భంగా పూర్వవిద్యార్థులు ఆమేకు ఆర్థిక చేయూత నందించి ఆధైర్యపడోద్దని ధైర్యంగా ఉండాలని మనోధైర్యం అందించారు. ఆర్థిక సహాయం అందించడం పట్ల మాధురి పూర్వవిద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపింది. మానవతా దృక్పదంతో ఆర్థిక సహాయం అందించడం పట్ల పలువురు పూర్వ విద్యార్థులను అభినందించారు. 1994-95 10వ తరగతి పూర్వ విద్యార్థులు యల్లారావు, త్రివేణి, దత్తప్రసాద్, ఆర్ఆర్ చికెన్ మార్కెట్ ప్రొపరెటర్ ఎడపల్లి ఉపేందర్, కోట శ్రీనివాస్, తదితరులున్నారు.

## ఐలయ్య మరణం మార్కిస్ట్ ఉద్యమానికి తీరనిలోటు

*గార్ల, జనవరి25 ప్రభాతవార్త:*

సిపిఎం పార్టి సీనియర్ నాయకులు, రాష్ట్రకమిటి సభ్యులు కాసాని ఐలయ్య మరణం మార్కిస్ట్ ఉద్యమాలకు తీరని లోటని సిపిఎం జిల్లా కారద్యర్శి వర్గసభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి అన్నారు. ఐలయ్య శనివారం గుండెపోటుతో మరణించడం పట్ల మండలపార్టి ఆద్వర్యంలో తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని ప్రకటించారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు కమ్యూనిస్టు పార్టిలు అవసరమున్న తరుణంలో ఆయన మరణం లోటును పూడ్చులేమన్నారు. ఖమ్మం జిల్లా ఉద్యమాలలో గార్లమండల పార్టి సీనియర్ నాయకులు అమరులు ఐతపు మంగపతిరావు, షేక్ సత్తార్‌మియా,లతో కలిసి మండల పార్టి నిర్మాణంలోను, అనేక సమస్యల పరిష్కారం కోసం, గొర్రెల, మేకల పెంపకందార్ల సంఘం అభివృద్ధి చేయడంలో ఎంతో కృషి చేశారని తెలిపారు. మండల కేంద్రంలో నిఇర్మతమైన మంగపతిరావు కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐలయ్య పాల్గొని ఉత్తేజిత ప్రసంగం చేశారని వారు గుర్తు చేశారు.

# పదవీకాలం ముగిసింది.... అభివృద్ధి స్థంభించింది !

## నేటితో కౌన్సిలర్ లు ఔట్ !

### పదేళ్ళ కాలంలో అభివృద్ధి శూన్యం

*పరకాల ప్రభాతవార్త*

గణతంత్ర దినోత్సవం రోజున త్రివర్ణ పతాకానికి సెల్యూట్ చేసి, పరకాల కౌన్సిలర్ లు పదవీ నుంచి నిష్క్రమించనున్నారు. పదేండ్ల కాలంలో జరిగిన ఎన్నికల్లో 5+ 5= 10 సంవత్సరాలుగా రెండు పర్యాయాలు అప్పట్లో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ పురపాలక చైర్మన్ పదవి కైవసం చేసుకుంది. అయితే మొదటి 5 సంవత్సరాలలోనూ రెండోసారి 5 సంవత్సరాలలో ఆయా కౌన్సిలర్ లు చేసిన అభివృద్ధిలంటూ చెప్పుకో తగ్గవి లేవని పరకాల జనం విమర్శిస్తున్నారు. పదవులను కాపాడుకోవడంతో ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలు పట్టణ సమస్యల పరిష్కారానికి పాటు పడిన దాఖలాలు లేవంటున్నారు. నాడేప్పుడో గ్రామ పంచాయతీ స్థాయిలో ఉన్నప్పుడు నిర్మించిన డ్రైనేజీలు కొన్ని శిథిలం కాగా, కొన్ని పూడుకుపోయాయి. మరికొన్ని ఆక్రమించి నిర్మాణాలు చేశారు. అలాగే దామెర చెరువుకు చెందిన అయిదు తూముల నాలాలు నామ రూపాల్లేకుండా పోయాయి. దామెర చెరువులో మొరం తవ్వకాలు చేపట్టినప్పుడు పలు కౌన్సిలర్ కు 30 ట్రాక్టర్ లను తీసుకోవచ్చని అప్పటి ఎమ్మెల్యే చెప్పారు. ఆ మొరం సమస్యాత్మక ప్రాంతాలలో ఉపయోగించాల్సి ఉండగా దానిని అమ్ముకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే లోతట్టు ప్రాంతాలైన, మమతా నగర్, శ్రీనివాస కాలనీ, మాదారం కాలనీలో సమస్యలు తిష్ట వేసి ఉన్నా పరిష్కారం శూన్యం. చూసి పోవడం తప్ప అభివృద్ధి శూన్యమని ఆయా ప్రాంత వాసులు చెబుతున్నారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు అందకుండా పార్టీ అనుయాయులకే పట్టా కట్టారని కౌన్సిలర్ ల పట్ల ఆగ్రహంతో జనం ఉన్నారు. అలాంటిది తిరిగి పదవులు పొందాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పరకాల నియోజకవర్గంలో వర్గాలుగా కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ, సీనియర్ లను పరిగణలోకి తీసుకోకుండా వ్యవహరిస్తోందనే ఆరోపణలు ఉన్నాయి. దానికి ఉదాహరణ తాజా గాంధీ భవన్ లో బీఆర్ఎస్ నుంచి వచ్చిన వారికే పదవులు ఇస్తున్నారనే ఘర్షణ. ఇదిలా ఉండగా కులం చెడిన సుఖం దక్కదా అన్న చందంగా పరకాల పురపాలక కౌన్సిలర్ లు గంపగుత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ముందస్తుగానే విమర్శలు వస్తున్నాయి. ఈ కౌన్సిలర్ ల హయాంలోనే అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలు ఎన్నో ఉండడం గమనార్హం. పదవులకే పరిమితమైన ఆ కౌన్సిలర్ పట్ల స్థానిక ప్రజల నుంచి పీడ వదులుతుందనే భావన, అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. స్పెషల్ ఆఫీసర్లుగా ఆర్డీవోపాలక వ్నర్గ గడువు ముగుస్తున్న పట్టణ స్థానిక సంస్థల్లో స్పెషల్ ఆఫీసర్ పాలన రానున్నది. అత్యవసర, రెగ్యులర్ జరిగే పనున్నంటికీ ఎలాంటి ఆటంకం లేకుండా ప్రత్యేకాధికారి చర్యలు చేపట్టనున్నారు. కీలక అభివృద్ధి పనులు జరగాలంటే కౌన్సిల్ తీర్మాణం తప్పనిసరి కావడంతో వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు సమాచారం. గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం పూర్తికాగానే పురపాలక సంఘం ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు తెలిసింది. కొలిక్కి రానున్న రిజర్వేషన్లు స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు పెంచేందుకు ప్రభుత్వం ఇటీవల కులగణన చేపట్టింది. ఇందుకు సంబంధించిన డేటా ఎంట్రీ కూడా దాదాపు పూర్తయ్యింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు బీసీ డెడికేటెడ్ కమిషన్ ను ప్రభుత్వం ఏర్పాటు చేయగా.. వారంలోగా ప్రభుత్వానికి రిపోర్ట్ అందించనున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. దాని ప్రకారం బీసీ రిజర్వేషన్లపై సర్కారు ప్రకటన చేయగానే పంచాయతీ ఎన్నికల ప్రక్రియ మొదలుకానుంది. ఆ లెక్కనే పెరిగిన బీసీ రిజర్వేషన్ల ఆధారంగా మున్సిపాలిటీ ఎన్నికలకు నోటిఫికేషన్ ఇవ్వవచ్చని అధికార యంత్రాంగం భావిస్తోంది.



## పనిలేని,పసలేని నాయకులు పత్రిక సమావేశాలు పెడుతున్నారు

**పదేళ్లలో ఒక్క వాగ్దానం నెరవేర్చలేని నేతలు ఇప్పుడు వరంగల్ అభివృద్ధి గురించి మాట్లాడటం హాస్యాస్పదం**

**పారదర్శకంగా పథకాల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**పార్టీలను చూడటం లేదు,వర్గాలను చూపడం లేదు**

**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేస్తునని చెప్పిన నేతలు ఇప్పుడు ఎక్కడ పోయారు**

**బి ఆర్ ఎస్ నేతలపై మండిపడ్డ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు**

*జనవరి 25, ప్రభాతవార్త బాలసముద్రం :*

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తొలి నాళ్ళలోనే ప్రజల పక్షాన నిలబడి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నమని, నిజమైన అర్హులకు న్యాయం జరిగేలా సర్వేలు చేపట్టిన అమలుకు సిద్ధం అవుతున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు, వర్ధన్నపేట శాసన సభ్యులు శ్రీ కే ఆర్ నాగరాజు గారు అన్నారు. శనివారం రోజున హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రేషన్ కార్డ్ ల ప్రక్రియ, ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియలో ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని స్పష్టం చేశారు. పదేళ్ల అధికారంలో ఉన్న మీరు ఎందుకు రెండు పడకల ఇళ్లను అందించలేకపోయారని ప్రశ్నించారు. మీరున్న పదేళ్లలో ఎంతమందికి ఇళ్లు ఇచ్చారు, ఎంతమందికి రేషన్ కార్డులు ఇచ్చారు అని నిలదీశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారని అంటున్న బి ఆర్ ఎస్ నేతలకు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు 3 వ స్థానం కల్పించారు. రానున్న ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కడుతారనేది జగమెరిగిన సత్యం అని పేర్కొన్నారు. సాక్షాత్తు నాటి ముఖ్యమంత్రి హోదాలో వరంగల్ నగరానికి వచ్చిన ప్రతి ఏటా వరంగల్ నగరని ఇస్తనన్న 300 కోట్ల నిధులు ఏమయ్యాయి. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేస్తానని ప్రగ్భలు పలికిన కెసిఆర్ ఇప్పుడు ఎక్కడ ఉన్నాడు. ఉనికిని చాటే ప్రక్రియ చేస్తున్న బి ఆర్ ఎస్ నేతలు రానున్న రోజుల్లో మీరు భూ స్థాపితం కావడం తథ్యం అని అన్నారు. ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు గారు మాట్లాడుతూ.. పారదర్శకంగా సర్వేలు జరుగుతున్నాయి. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమం పథకం అందేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రజలు మిమ్మల్ని తరిమికొట్టే సమయం ఆసన్నమైంది. మాజీలందరు పోలీసుల మీద నమ్మకం లేదు అనడం సిగ్గుచేటు. రైతు రుణమాఫీ రానివాళ్లకు మళ్లీ పునః పరిశీలన చేసి రైతులను ఆదుకోవాలని చూస్తున్నాం. రేషన్ కార్డ్, ఆరోగ్యశ్రీ కార్డ్, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. నిలకలేని మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న ప్రతిపక్ష పార్టీల నాయకులకు ప్రజలు తగిన బుద్ధి మళ్లీ చెప్తారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సి బస్వరాజు సారయ్య, మేయర్ శ్రీమతి గుండు సుధారాణి,కూడ చైర్మన్ శ్రీ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ , కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ ఓటర్ దినోత్సవ ర్యాలీ.

*శాయంపేట,జనవరి 25, ప్రభాతవార్త :*

15వ జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా ప్రధాన ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో మండల ఉన్నత అధికారుల ఆధ్వర్యంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థిని, విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ 18 ఏండ్లు నిండిన యువత ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ



కార్యక్రమంలో తహశీల్దార్ కాల్వల సత్యనారాయణ, ఎంపీడీవో ఫణిచంద్ర, విద్యాశాఖ అధికారి బిక్షపతి, ఎంపీఓ రంజిత్ కుమార్, ఆర్ ఐ రమేష్ ఖన్నా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## రోడ్డు భద్రత నియమాలను పాటించండి.

### సీఐ పి.రంజిత్ రావ్, ఎస్సై జక్కుల పరమేష్.

*శాయంపేట,జనవరి 25 ప్రభాతవార్త :*

రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని పరకాల రూరల్ సీఐ పి.రంజిత్ రావు,ఎస్సై జక్కుల పరమేష్ తెలిపారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహంలో



శనివారం ప్రమాదాల నియంత్రణ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ, ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఏడాది వాహనదారులు రోడ్డు ప్రమాదాల్లో చాలా మంది మరణిస్తున్నారన్నారు. హెల్మెట్ ధరించకపోవడం, ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడంతో ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. చాలా మందికి అవగాహన ఉన్నా నిర్లక్ష్యంతో రూల్స్ ను పాటించడం లేదని ప్రధానంగా హెల్మెట్ ధరించకపోవడంతో అనేక మంది మరణిస్తున్నారన్నారు. రోడ్డుప్రమాదాలను తగ్గించడమే ప్రధాన లక్ష్యంగా పోలీసు శాఖ పని చేస్తుందని,రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్, కారు నడిపేవారు, సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. మూలమలుపుల వద్ద రోడ్డు దాటకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యత గల పౌరులుగా రహదారి భద్రత నియమాలను పాటించి మెరుగైన సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని సీఐ, ఎస్సై పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాలుగు పథకాల అర్హుల ఎంపిక.

### నేడు జరగబోయే గణతంత్ర దినోత్సవంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేత.

*శాయంపేట, జనవరి 25, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఆహార భద్రత కార్డుల అర్హుల జాబితాలను నేడు జరగబోయే గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని గట్ల కానిపర్తి గ్రామంలో ఎంపికైన అర్హులైన లబ్ధిదారులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చేతుల మీదుగా అందచేయనున్నారు. ఈ మేరకు శనివారం రాత్రి మండల ఉన్నత అధికారులు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల జాబితాల నుండి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక ప్రక్రియలు నిమగ్నమై ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డి డబ్ల్యు ఓ జయంతి, స్థానిక తహసిల్దార్ కాల్వల సత్యనారాయణ, ఎంపీడీవో పని చంద్ర ఎంపీఓ రంజిత్ , రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్ ఖన్నా ఉన్నారు.



# నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్.

**ములుగు, జనవరి 25, ప్రభాతవార్త :** 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్. నిష్పక్షపాతంగా ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓటును మించి ఏమీ లేదునేను కచ్చితంగా ఓటు వేస్తాను అనే థీమ్ తో జరిగిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ , రెవెన్యూ అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి, స్థానిక సంస్థలు అదరపు కలెక్టర్ సంపత్ రావు లతో కలిసి పాల్గొని ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య ఎన్నికల్లో ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు ఓటింగ్ ప్రాముఖ్యత ప్రతి ఒక్కరికి తెలియ జేయడం కోసం జనవరి 25వ తేదీని జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు కుల మతాలకు రాగద్వేషాలకు అతీతంగా నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని 18 సంవత్సరాల నిండిన యువతి యువకులు తప్పనిసరిగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటరు బాధ్యతగా ఓటు



హక్కును వినియోగించుకోవడం జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రధాన ఉద్దేశం అని ఓటు హక్కు ప్రాముఖ్యతపై అందరికీ అవగాహన కల్పించి 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటు హక్కు కల్పించాలని పేర్కొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో రెవెన్యూ ఉద్యోగుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో గెలుపొందిన వారికి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి రంపతి, డి సి ఓ సర్దార్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ అధికారి తులా రవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నేడే అట్టహాసంగా సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం

అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

పథకాల ఎంపికలో అవకతవకలకు చోటు ఇవ్వద్దని ఆదేశాలు...



**ములుగు జిల్లా ప్రభాతవార్త,** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం నుండి శ్రీకారం చుట్టడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ. శాంతికుమారి శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రతిష్టాత్మక నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం చేపట్టాల్సిన చర్యల గురించి తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్య క్రమానికి ప్రతి మండలంలో ప్రజా ప్రతి నిధులను సంప్రదించి వారి సూచన మేరకు ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసుకోవాలన్నారు. ఎంపిక చేసిన ప్రతీ గ్రామంలోనూ పథకాల ప్రారంభోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేదిక, షామియానా, తాగునీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లను చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులను ముఖ్య అతిథులుగా ఆహ్వా నించాలని, మధ్యాహ్నం ఒంటి గంటకు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టాలన్నారు. ఎంపిక చేసిన గ్రామంలోనే నాలుగు పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశంతో కూడిన వీడియోను ప్రదర్శించా లన్నారు. ఒక్కో పథకానికి గాను ప్రత్యేకంగా ఒక్కో బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార భద్రత కార్డులకు తహసీల్దార్ నేతృత్వంలో, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపీడీఓ ఆధ్వర్యం లో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి నేతృత్వంలో, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి గాను ఏ.పీ.ఓ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను నియ మించాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు ఓవరాల్ ఇంచార్జీలుగా వ్యవహరిస్తూ నాలుగు సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గ్రామాలకు వెళ్ళడానికి ముందే ఆయా పథకాలకు సంబంధించిన లబ్దిదారుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించు కోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జాబితాలో నూటికి నూరు శాతం అర్హులు మాత్రమే ఉండేలా సరి చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనర్హులు ఉండకూడదని అన్నారు. ప్రజాపాలన గ్రామ సభల సంధర్భంగా వచ్చిన దరఖాస్తులను సైతం పరిశీలించి, ఆయా పథకాల కింద అర్హుల పేర్లను జాబితాలో చేర్చాలని, పథకాల ప్రారంభోత్సవ కార్య క్రమంలోనే వారికి కూడా పథకాల మంజూరీకి సంబంధించిన ప్రొసీడింగ్స్ అందించాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా తప్పనిసరి లబ్ది చేకూరేలా చొరవ చూపాలని అన్నారు. అదే సమయంలో అనర్హులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి విమర్శలు, ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,** ములుగు జిల్లాలో రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా 01.01.2025 నుండి 31.01.2025 వరకు వివిధ కార్యక్రమాలని చేపడుతున్న సంగతి ప్రజలకు విధితమే..ఈ సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా 3కే రన్నింగ్ పోటీలని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, జిల్లా డిసిసి ప్రెసిడెంట్ పైడాకుల అశోక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్.పి ఐపీఎస్ మాట్లాడుతూ...ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం జిల్లాలో ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా, రోడ్డు నియమాలు నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని సూచించారు. ప్రమాదాలు ఎక్కువగా అతివేగంగా వాహనాలు నడపడం వలన జరుగుతున్నాయని, వాహనాలు నడిపే సమయంలో తమ ప్రాణాలనే కాకుండా తమపై ఆధారపడిన కుటుంబ సభ్యులను దృష్టిలో వుంచుకొని వాహనాలను నడుపుతూ సురక్షితంగా గమ్యస్థానం చేరుకోవాలని జిల్లా ఎస్పి సూచించారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్, మొబైల్ ఉపయోగిస్తూ డ్రైవింగ్, సీట్ బెల్ట్ లేకుండా ప్రయాణించుట, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం లాంటి సమయంలో రోడ్డు ప్రమాదం సంబవిస్తే అధిక ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని కావున ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సురక్షితంగా తమ గమ్యాన్ని చేరాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కావలసిన తగు సూచనలు పైన గ్రామ ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రమాదాల నివారణకు విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు ప్రమాదాలకు గల కారణాలు, నివారణకు తీసుకోవాల్సిన చర్యలు మరియు ప్రమాదాల జరిగినప్పుడు తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ...తప్పులు చేస్తూ ఎదుటి వారి ప్రాణాలను తీసి హక్కు ఎవరికీ లేదని, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ నియంత్రణ అలవర్చుకోవాలని సూచించారు. నేడు అధిక సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు తప్పు దారులలో వాహనాలను నడపటం, అధిక వేగం, హెల్మెంట్ ధరించకపోవడం, మద్యం సేవించి వాహనాలను నడపడం వలన ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతో విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని వ్యక్తం చేశారు. యవత రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ తమతో పాటు తమ చుట్టూ ఉండే వారికి కూడా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధికార యంత్రాంగం, పోలీసు శాఖ అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, యువతి యువకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## భద్రాద్రిలో ఉట్టిపడిన జాతీయభావం

-మూడు రంగుల జాతీయ జెండాతో మురిసిన భద్రగిరి

-250 మీటర్ల పొడువు గల జాతీయ జెండాతో భారీ ప్రదర్శన




**ములుగు, జనవరి 25, ప్రభాతవార్త :** 76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్, శ్రీ నన్నపనేని మోహన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (కొత్రాజుల గుట్ట) సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ జెండా యొక్క విశిష్టతను, దేశభక్తిని చాటుతూ 250 మీటర్ల పొడవు గల జాతీయ జెండాతో మహనీయుల త్యాగాలను స్మరిస్తూ భారత్ మాతాకీ జై , జై జవాన్ జై కిసాన్, దేశం దేశం వీరుల దేశం భారతదేశం అని నినాదాలు చేస్తూ దేశభక్తిని చాటుతూ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ మాట్లాడుతూ... విద్యార్థులందరూ కూడా ఈ దేశ స్వాతంత్రం కోసం జాతిపిత మహాత్మా గాంధీ, నెహ్రూ, పటేల్, నేతాజీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి ఎంతోమంది మహానుభావుల త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర ఫలాలు అని అన్నారు. విద్యార్థులందరూ కూడా మహనీయుల త్యాగాలను స్మరించు కుంటూ వారందరి స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు. అనంతరం ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి , హై స్కూల్ హెచ్ఎం పి.రామకృష్ణ లు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం స్వాతంత్ర దినోత్సవం గణతంత్ర దినోత్సవం రోజున విద్యార్థులలో ప్రజల్లో మన దేశభక్తిని చాటాలని మహనీయుల త్యాగాన్ని తెలియజేయాలని సంకల్పంతో ప్రతి సంవత్సరం జాతీయ జెండాతో పట్టణంలో ప్రదర్శన నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులందరూ కూడా మహనీయుల ఆదర్శ స్ఫూర్తితో వారి అడుగుజాడల్లో నడుస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. విద్యార్థులకు ప్రజలకు ప్రతి ఒక్కరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ర్యాలీ కారణంగా వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పట్టణ ట్రాఫిక్ పోలీసులు అడుగడుగునా ఏర్పాట్లు గావించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్సై వెంకటేశ్వర్లు, పాఠశాల హెచ్ఎం పులిపాటి రామకృష్ణ, ఉపాధ్యాయులు ధనకొండ శ్రీనివాసరావు ,పీఈటీ రమణ ట్రస్టు నిర్వాహకులు బాలరాజు, బూరం.నవీన్, బి సాయికుమార్ ,వంశీ , ఎడ్విన్ కిషోర్, ఉపాధ్యాయులు ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

## వ్యక్తి ఆత్మ హత్య..

బెస్తగూడెం గ్రామంలో కమ్ముకున్న విషాద ఛాయలు..



**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం)** కడుపు నొప్పి తట్టుకోలేక బెస్తగూడెం గ్రామానికి చెందిన గుండారపు వెంకటేశ్వర్లు టాబ్లెట్స్ వేసుకొని చనిపోయిన ఘటన మండలం లో వెలుగు చూసింది. కుటుంబ సభ్యులు ఇచ్చిన వివరాల ప్రకారం మృతుడు గత కొంతకాలం గా కడుపు నొప్పి తో బాధపడుతూ ఉన్నట్టు తెలుస్తోంది. ఈనెల ఇరవై మూడు సాయంత్రం ఇంటి వద్ద నుండి బయలు దేరి కూతురు వద్దకు వెళ్తానని చెప్పినట్టు మృతుడి అన్న తెలిపాడు . తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వెంకటేశ్వర్లు మనస్తాపానికి గురై నట్లు తెలుస్తోంది. దీనికి తోడు భార్య అంజలి కి కూడా అనారోగ్య సమస్యలు ఉన్నాయని అన్నారు. అనారోగ్య సమస్యల నుండి ఎప్పటికి బయట పడలేనని భావించి బెస్తగూడెం గ్రామ శివారులో టాబ్లెట్స్ వేసుకొని చనిపోయినట్టు మృతుడి అన్న గుండారుపు సత్యం పోలీసులకు వివరించారు. స్థానిక ఎస్సై కొప్పుల తిరుపతిరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు కన్నీటి శోకంలో ఉన్నారు.

## ఐటిడిఏ మూల మలుపుల వద్ద దిగబడిన భారీ వాహనం..

ఎక్కడి అక్కడే నిలిచిపోయిన వాహనాలు..
స్తంభించిన రవాణా..
వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టి ట్రాఫిక్ క్లియర్ చేసిన..
ఎస్సై తాజుద్దీన్.



**ఏటూరునాగారం రూరల్ జనవరి 25, ప్రభాతవార్త :** ప్రజా రక్షణ ధ్యేయంగా ప్రజా రక్షణ పోలీస్ ల బాధ్యత అంటూ నిత్యం పోలీస్ శాఖ పనిచేస్తుందని ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్ అన్నారు. ఏటూరునాగారం ఐటీడీఏ మూల మలుపుల వద్ద శనివారం తెల్లవారు జామున భారీ వాహనం దిగబడింది. దీంతో ప్రధాన అర్థదారిపై వాహనాలు ఎక్కడికక్కడే నిలిచి పోయాయి. వెంటనే సమాచారం అందుకున్న ఏటూరునాగారం ఎస్ఐ తాజాదిన్ స్పందించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జెసిబి సహాయంతో ట్రాఫిక్ క్లియర్ చేయించడం జరిగింది. 163 వ జాతీయ ప్రధాన రహదారి భారీ వాహనాలు ఇసుక లారీలు నిత్యం ప్రయాణించడం ద్వారా ప్రధాన రహదారి పై పెద్దపెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారు తున్నాయి. ఏటూరునాగారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇప్పటికీ నాలుగు సార్లు ప్రధాన రహదారిపై ఏర్పడ్డ గుంతలను స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో గుంతలను పూడ్చడం జరిగింది. ప్రజా రక్షణే బాధ్యతగా పనిచేస్తున్న పోలీసుల సేవలను ప్రజలు కొనియాడుతూ అభినందిస్తున్నారు. పూర్తిస్థాయిలో పటిష్టంగా జాతీయ ప్రధాన రహదారి ఉండే విధంగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ఇట్టి ఐటిడిఏ మూల మలుపుల వద్ద రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు అత్యంత అమూల్యమైనది..

*ఏటూరునాగారం రూరల్, జనవరి 25, ప్రభాతవార్త :*



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరునాగారం నందు జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల స్వేప్ విభాగము మరియు రాజనీతి శాస్త్ర ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ డా బి రేణుక ఈ కార్యక్రమంను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఓటుహక్కు చాలా ముఖ్య మైనదని, అర్హత పొందిన అందరూ ఓటు హక్కును వినియోగించు కోవాలని పేర్కొన్నారు. అనంతరం రాజనీతి శాస్త్ర విభాగాధిపతి కె రమేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య విధానంలో ఓటు హక్కు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, యువత దీనిని గమనించి ఓటును నమోదు చేసుకొని సరియైన వ్యక్తిని ఎన్నిక చేసుకునే అధికారం ఓటర్ కే ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వేప్ ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్త సిహెచ్ వెంకటయ్య, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ జ్యోతి, భాస్కర్, సుమలత, జీవవేణి, భావన, శేఖర్ తదితర అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే తెల్లం జన్మదిన వేడుకలు

*వాజేడు జనవరి 25, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా వాజేడు మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల జీవించి భద్రాచలం ప్రజలకు సేవలు అందించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు, మాజీ జెడ్పిటిసి తల్లడి పుష్పలత,మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాట్ల వాసు , చెన్నం ఎల్లయ్య, ఖాజావలి, కాకర్లపూడి కళ్యాణ్,తల్లడి నాన బాబు,సేవాదళ్ మండల అధ్యక్షులు రాణి మేకల రాంబాబు,కాశీ,రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం నశించాలి

రెవెన్యూ భూములలో రైతుల బోర్లకు పర్మిషన్ ఇవ్వాలి



**గోవిందరావుపేట ప్రభాతవార్త** గోవిందరావుపేట మండలం పసర ఫారెస్ట్ కార్యాలయం ముందు రైతులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ ధర్నాను ఉద్దేశించి రైతు సంఘం రాష్ట్ర నాయకులు తుమ్మల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గత 60 సంవత్సరాలు నుండి రైతులు రెవెన్యూ భూములలో కాస్తు కబ్జాలో ఉన్నారు .సర్వేనెంబర్ 175 లో 2,200 ఎకరాలు రెవెన్యూ భూమి సర్వే నెంబర్ 95లో 30 ఎకరాలు సర్వే నెంబర్ 41 లో 183 ఎకరాలు రెవెన్యూ భూమి కలదు ఈ భూములలో ఏడో విడత భూ పంపిణీలో గతంలో ప్రభుత్వం అసైన్మెంట్ పట్టాలు ఇచ్చినారు .అంతే కాకుండా సర్వేనెంబర్ 175 లో కేసీఆర్ ధరణి పట్టాలు ఇచ్చినాడు. రైతులు పంటలు వేసుకొని గతంలోనే 20 30 సంవత్సరాల నుండి బోరు వ్యవ సాయం చేస్తున్నారు ఆ బోర్ల రిపేరు కొరకు బోర్లు వేయడం కోసం రైతులు బోరు బండ్లను తీసుకుపోతే పసర ఫారెస్ట్ ఎఫ్ఆర్ఓ బోర్ వెయ్యకుండా అడ్డం తిరిగి రైతులను ఇబ్బంది పెడుతున్నారు .పట్టా భూములలోకి కూడా బోర్ వేయలేకపోవడం ఫారెస్ట్ అధికారుల అనాలోచిత నిర్ణయమని వెంటనే రైతులకు బోర్లకు పర్మిషన్ ఇవ్వాలని లేనియెడల భవిష్యత్తులో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో మార పోయిన సారయ్య ,పుప్పాల రాజన్న, గజ్జి ఎలేందర్, ఎక్స్ ఎంపిటిసి లాకవత్ రామచందర్ అంబాల మురళి డి అన్నమయ్య ,సల్లూరి రామకృష్ణ ,బుర్రి వీరయ్య సాయిబాబా తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు,

*గోవిందరావుపేట ప్రభాతవార్త*



మండల పరిధిలోని పసర గ్రామానికి చెందిన సామ నాగిరెడ్డి శనివారం మృతి చెందగా ఆయన కుటుంబాన్ని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ బృందం పరామర్శించడం జరిగింది, పైడాకుల అశోక్ మృతుని కుటుంబానికి పూలమాలవేసి నివాళులర్పించారు, అశోక్ మాట్లాడుతూ మృతుడు నాగిరెడ్డిచిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా అందరితో కలుపుగోలుగా పలకరించే వారని ఆయన అన్నారు,అశోక్ వెంట కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పులుగుజ్జు వెంకన్న, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి, గ్రామ అధ్యక్షులు బద్దం లింగారెడ్డి, మిరియాల యాదగిరి రెడ్డి, యూత్ నాయకులు జక్కు రణదీప్, గొంది కిరణ్, దేవరపల్లి మల్లారెడ్డి, సామ చిట్టిబాబు పాలూరు ఉన్నారు,

## ఉత్తమ ఎన్నికల ఓటర్ నమోదు అధికారిగా ములుగు తాసిల్దార్

గవర్నర్ చేతుల మీదుగా అవార్డు స్వీకరణ.




**ములుగు, జనవరి 25, ప్రభాతవార్త :** ఉత్తమ సహాయ ఎన్నికల ఓటర్ నమోదు అధికారిగా భారత ఎన్నికల సంఘం రాష్ట్ర స్థాయి లో రాష్ట్ర ఎన్నికల అధికారి చే గుర్తింపు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా 15 వ జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకుని ఉత్తమ ఎన్నికల విధానాల అనుసరణ బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసు గా ములుగు తహసిల్దార్ ఎన్. విజయ భాస్కర్ ప్రశంసా పత్రం పొందడం జరిగింది.




## కాటాపురం హైస్కూల్ ప్రగతికి అమెరికా రవిచేయుత

విద్యార్థులు భవిష్యత్తుకు కంప్యూటర్ల విద్య దోహదం
ఈ ఊరి పెద్దల ప్రోత్సాహం మరువలేనిది.,
విద్యార్థులు ఆది గ్రామం నుంచి అమెరికా దాక ఎదగాలి.



**తాడ్వాయి ప్రభాతవార్త (జనవరి25)** జిల్లాకేంద్రానికే మారుమూలన గల ఈచదువులమ్మ బడి ఎంతోగొప్పది. తాడ్వాయి మండల కేంద్రానికి దూరంగా విసిరి పారేసినట్టుగా ఉన్న ఈ కుగ్రామం కాటాపురం మండలంలోనే పెద్దది. విద్యార్థులు పేదరికం మూలంగా మట్టిలో మాణిక్యాలుగా ఎదుగు తున్నారు.విద్యలో జిల్లాలోనె రెండోస్థానంలో ఈహైస్కూల్ నిలిచింది. కార్పోరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ఉపాధ్యాయులు బోధిస్తున్నారు. క్రీడల్లో రాష్ట్రస్థాయికి ఎదగారు. జిల్లాకేతలమానికంగా ఎదిగి కీర్తి,ప్రతిష్ఠ తెస్తున్నారు. హైస్కూల్ హెడ్ మాస్టర్ ప్రోత్సాహం వ్యాయమ ఉపాధ్యాయు లశిక్షణతో విద్యార్థులు క్రీడల్లో ఎదిగారు. ఉపాధ్యాయుల బోధనతో చదువులో రాణించారు. హైస్కూల్ ప్రగతిపైఅమెరికా రవి నజర్!! కాటాపురం హైస్కూల్ ప్రగతిపై ఇదే గ్రామానికి చెందిన ఇదేగ్రామంలో చదివిన పులి పెద్దరవి చదువులో ఎదిగి అమెరికా వెళ్లి ఉద్యోగంలో చేరారు. మేథస్సు ప్రగతికి పదును పెట్టి ఆదేశానికి పేరు కీర్తులు తెచ్చేవిధంగా ఎదిగారు. ఈహైస్కూల్ అభివృద్ధికి చేయుత ఇస్తానని ముందుకొచ్చారు. కంప్యూర్లను కొనిఉచితంగా విద్యార్థులకు పంపిణీ చేశారు.విద్యార్థులు ఎదగాలని ఆకాంక్షించారు. ఇంకాఎదగాలని కోరారు. కాటాపురం గ్రామానికి మంచిపేరు తెస్తూ ఉద్యోగం పొందితే మిగతావాళ్లకు ఆదర్శంగా ఎదగాలని చెప్పారు. విద్యార్థులు అభివృద్ధికోసం ఇంకా అభివృద్ధి కిసాయం చేస్తాను. గ్రామ పెద్దలు ప్రోత్సాహం మరువ లేనిదని అమెరికా రవి సూచించారు.ఉపాదాయులు కృషి మరువ లేనిదన్నారు

## పోలీసు క్రీడల్లో తాడ్వాయిపస్ట్

2కె రన్ లొ ముగ్గురు మండల టాపర్లు




**తాడ్వాయి,ప్రభాతవార్త(25జనవరి)** తాడ్వాయి మండలానికి మంత్రిసీతక్క, ఎంపి బలరాం, కలెక్టర్,ఎస్పీ అభి నందనలు తెలిపారు. పోలీసులు జిల్లా సంధ్రంలో నిర్వహించిన రెండు కిలోమీటర్ల పరుగు పందెంలో తొమ్మిది మండలాల నుంచి పాల్గొన్నా బాలబాలికల్లో తాడ్వాయి మండలానికి టాపర్ గానిలిచారు. ఇందులో బాలురవిభాగంలో కాల్వపెల్లికి చెందిన కుర్సం,రవి మండలటాఫర్ గానిలువగా, ఇదేమండలం వెంగ్లాపురంకు చెందిన తెల్లం ప్రియాంక మండలటాఫర్ గానిలిచింది. ఇదిలాఉండగా దట్టమైన అడవుల్లో ఉంటున్న మొండ్యాలతోగుకు చెందిన మడకం భీమయ్య మండలటాఫర్ గా నిలిచి అందరిని ఆశ్చర్యపరిచాడు. అందరిలో తానుఎమితక్కువ కాదని నిరూపించడం విశేషంగా ఉందంన్నారు. ఇదంతాతాడ్వాయి ఎస్సై, సిబ్బంది కష్టమైన సేవలే అని సీతక్క, ఎం పి.,బలరాం నాయక్ కలుక్టర్, ఎస్పీశబరిష్ కొనియారు. తాడ్వాయి మండలం మారుమూలకు చెందిన గ్రామాలలో మట్టిలో మాణిక్యాలు ఉండటం గమనార్హంగా ఉందన్నారు. తాడ్వాయి మండలానికి చెందిన ముగ్గురు విద్యార్థులు పోలీసుల రోడ్డుభద్రతా ఉత్సవాల్లొ బాగాంగ నిర్వహించిన రెండుకిలోమీటర్ల పరుగుపందెంలో గెలుపొంది టాఫర్లుగా రావడం ఎంతోగర్వకారణంగా ఉందన్నారు. ఈవిషయం తెలుసుకున్న అధికారులు ప్రజాప్రతినిదులు హర్షవ్యక్తం చేశారు. జిల్లానలు మూలలనుంచికూడ తాడ్వాయి మండలానికి అభినందనలు వెల్లువ తెలుతున్నారు. చిన్నవయస్సులొ పరుగుపందెంలో టాఫర్లుగా ఎదగడం రాబోయే రోజుల్లొ జాతీయస్థాయికి ఎదుగుతారని అభినందిస్తున్నారు. ములుగు డిఎస్పీ రవీందర్, పస్రా సి ఐ రవీందర్ ఏటూరునాగారం ఏ,ఎస్పీ ,,,సి ఐ అనుముల శ్రీనువాస్ అన్నిమండలాలకు చెందిన ఎస్సైలు సిబ్బంది ఎస్సై చింతానారాయణ, మెరిసాంబయ్య,పూజారి రమేష్, ఆర్మీరమేష్,, వెంకన్న ,,శ్రీను, కానిస్టేబుల్స్, మహిళాకానిస్టేబుల్స్, హోంగార్డులు వారిసేవలను అందించారు. వివిధపాఠశాలకు చెందిన పీ డీ లు వ్యాయమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి 420 హామీలు ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్

*జనవరి 25, ప్రభాతవార్త బాలసముద్రం :*

**మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**

తెలంగాణా ప్రజలను మభ్యపెట్టి 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ మోసం చేసింది, గ్రామ/వార్డ్ సభల పేరిట , దరఖాస్తుల పేరిట , సర్వే ల పేరిట కాలయాపన చేస్తోంది అని టిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయభాస్కర్ విమర్శించారు. గతంలో మన జిల్లాలో పనిచేసిన ఉన్నత అధికారిణి, పమేలా సత్పతి ,తిళీ, ఒక మహిళా అధికారి అని చూడకుండా దూషించడాన్ని మేము ఖండిస్తున్నాము అని అన్నారు. గాలిలో గెలిచిన మీరు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని..హామీలు నెరవేర్చమని అడిగితే కట్టేసి కొడుతాము అని బెదిరింపులకు దిగుతున్నారు 4,5 నెలల్లో జరబోయే స్థానిక ఎన్నికల్లో ఎవర్ని ఎవరు కోడతారో చూద్దాం అంటూ హెచ్చరించారు. ఇచ్చిన హామీలు అడిగితే కొడతాం అని అనడం ఎంత వరకు సమంజసం, రైతుబంధు రైతు భీమా అడుగుతే కొడతారా ? ఇందిరమ్మ ఇల్లివ్వమని అడుగుతే కొడతారా ? మా మహిళలు 2,500 అడుగుతే కొడతారా ? 4000, 6000 పెన్షన్ అడిగితే కొడతారా అని ప్రశ్నించారు.

**మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ**

మన జిల్లా మంత్రి అయిన కొండా సురేఖ గ్రామ సభలకు హాజరు కాదు.. గుమాస్తలను పెట్టుకొని వ్యవస్థను నడిపిస్తున్నారు. మా వరంగల్ లో 2,3 షాపింగ్ మాల్స్ ని కూలగొట్టి ఆరంభ శూరత్వం ప్రదర్శించి...సెటిల్ మెంట్ అనంతరం మళ్ళీ ఆ షాపింగ్ కాంప్లెక్స్ లకు పరదాలు అడ్డు కట్టి నడిపిస్తున్నారు. వార్డు సభల్లో పాల్గొన్నది లేదు, అభివృద్ధి ఆగిపోయింది, మేము తీసుకొచ్చిన నిధులకే కొబ్బరికాయలు కొడుతూ వారి పేరు చెప్పుకుంటున్నారు అని విమర్శించారు.

**మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య మాట్లాడుతూ**

ఖాజా పాషా అనే మహబూబ్ నగర్ రైతు ఆత్మహత్యతో...కాంగ్రెస్ పాలనలో 409 మంది రైతు ఆత్మహత్యలు జరిగాయి... ఇవన్నీ రేవంత్ రెడ్డి చేసిన హత్యలు అని అన్నారు. 15000 ల రైతు భరోసాను 12000 ల కి తీసుకొచ్చి....సంవత్సరం రైతు భరోసాను ఎగవేస్తున్నారు స్టేషన్ ఘన్పూర్ లో...కడియం శ్రీహరి గ్రామసభల్లో పాల్గొనకుండా క్రికెట్ పోటీల్లో పాల్గొంటున్నారు. ప్రతి రైతుకు ఎకరానికి కాంగ్రెస్ ప్రభుత్వం 17500 ఇప్పటికే బాకీ పడింది. రైతు కూలీలకు ఇస్తామన్న 12 వేలల్లో కోత పెడుతున్నారు, కౌలు రైతుల సంగతే మర్చిపోయారు, అంతా బోనస్ బోగస్ అయింది. రుణమాఫీ 30, 40 శాతానికి మించలేదు. కోతలు, బోగస్ మాటలతోనే ప్రభుత్వం నడుస్తోంది.

**మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ**

గత వారం రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న గ్రామ సభలు పూర్తిగా అట్టర్ ఫ్లాప్ అయ్యాయి. ఈ రాష్ట్రంలో ఒక్క లబ్దిదారుణ్ణి ఈ రోజుకూ సెలెక్ట్ చేయలేదు... మంత్రులు ఎమ్మెల్యే లు ఎన్ని గ్రామసభల్లో పాల్గొన్నారో జిల్లా కలెక్టర్లు ప్రకటించాలి. నర్సంపేట లో పోలీస్ స్టేషన్ ఎదుట మాజీ కౌన్సిలర్ ని కొడితే.. గంటల తరబడి న్యాయం కోసం ఎదురుచూస్తే పోలీస్ వారు న్యాయం చేయలేదు.. తిరిగి బాధితులపైనే కేసులు పెట్టారు మీ ఇంటెలిజెన్స్ వ్యవస్థ విఫలమైంది, పోలీసు పాలన నడుస్తోంది, వరంగల్ సీపీ అంటే గౌరవం వున్నది... ఎమ్మెల్యే లకి ఏకే 47 లని ఇస్తూ 2+2 గన్ మెన్స్ ని ఎలా ఇస్తారు... వరంగల్ సి పి ఈ అంశం మీద దృష్టి పెట్టాలి అని అన్నారు. తుపాకులతో తిరుగుతూ కొందరు ప్రజలను ఆందోళనకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.

**మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ**

స్థానిక ఎన్నికల కోసం...ప్రజలను మోసం చేయడం కోసం మాత్రమే గ్రామసభలు జరిగాయి ఈ ప్రభుత్వం ఏ ఒక్క మాట మీద నిలబడలేదు... దావోస్ సింగపూర్ పోయి..ఇప్పుడు లక్ష కోట్లు..పోయిన సారి 40 వేల కోట్లు తెచ్చాము అన్నారు అవి ఎక్కడికి పోయాయి...సిగ్గులేని రేవంత్ రెడ్డి మీ ఇంటి పక్కనే కదా మేఘా కృష్ణా రెడ్డి ఉండేది పోలీస్ వాళ్ళని కార్యకర్తలు లాగా వాడుకుంటున్నారు...వాళ్ళతో తప్పుడు కేసులు పెట్టిస్తున్నారు అని విమర్శించారు. అధికారులు గుర్తుపెట్టుకోవాలి రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే.



# స్థానిక ఎన్నికల కోసమే కాంగ్రెస్ పార్టీ డ్రామా.. గ్రామసభలు..!

## -మాజీ ఎమ్మెల్యే పెద్ది

*నల్లబెల్లి, జనవరి 25, ప్రభాతవార్త*

రాభోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం తమ ఉనికిని చాటుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ పథకాల పేరుతో డ్రామ గ్రామ సభలకు తెరలేపిందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులను తేల్చలేనప్పుడు గ్రామ సభలు ఎందుకిన ఆయన ప్రభుత్వానికి సూటి ప్రశ్నవేశారు. నిర్భందాలు పోలీసుల ప్రహారాలలో గ్రామ సభలు నిర్వహించడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలు వారి పనులను వాయిదా వేసుకొని గ్రామ సభలకు వస్తే హామి ఇచ్చిన పథకం ఒక్కటి సైతం మంజూరి కాకపోవడం శోచనీయమన్నారు. గ్రామ సభల పేరుతో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర మంత్రులు, ఏడు రోజుల హంగామా చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గాల్లో రైతు భరోసా, రైతు కూలీ సహాయం, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పంపిణికి ఎంత మంది లబ్ధిదారులను గుర్తించారో సమాదానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల ప్రకారం ప్రస్తుతం ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం జనవరి 26న అన్ని గ్రామాల్లో లబ్ధిదారులకు పథకాలు పంపిణి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామ సభల పేరుతో పేదల ఉపాధిని దెబ్బతీసి లక్షల మంది ప్రజల సమయాన్ని వృదా చేశారే తప్పా చివరకు ఒక్క లబ్ధిదారున్ని సైతం తెల్చకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మాటమార్చిందని ఆయన దుయ్యబట్టారు. ప్రజలను మభ్యపెట్టేందుకే ఇందిరమ్మ ఇండ్లు అర్హులంటూ నియోజకవర్గంలో 40వేల మంది పేర్లను గ్రామ సభల్లో చదివారని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ కూలి సహాయం రేషన్ కార్డుల విషయంలో ఇదే తీరుగా వ్యవహరించారన్నారు. జనవరి 26న నియోజకవర్గంలో ఎంత మంది లబ్ధిదారులకు పథకాలు ఇస్తారో ఇప్పటికి తేల్చకపోవడం ప్రజలను మోసం చేయడమే అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే గ్రామ సభల డ్రామాను తెరమీదకి తెచ్చింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వమన్నారు. గ్రామ సభలకు బీఆర్ఎస్ పార్టీ ఎలాంటి ఆటంకం కలిగించలేదని బిఆర్ఎస్ పార్టీ సైతం గ్రామ సభలకు అందరు హాజరవ్వాలని, ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చిందని ఆయన గుర్తు చేశారు. రైతు భరోసా, రైతులకు 17500 రాష్ట్ర ప్రభుత్వం బాకి పడిందని 6వేల రూపాయలు వేసి తప్పించుకోవాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చూస్తుందన్నారు. ఇప్పటికైనా మాట ప్రకారం గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల జాబితాను చదివిన అధికారుల లెక్క ప్రకారం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పథకాలను అందజేయాలని లేని పక్షంలో స్థానిక ఎన్నికల్లో ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎలక్టోరల్ అవార్డు అందుకున్న ఏసీపీ జితేందర్ రెడ్డి

*వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త*

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సార్వత్రిక ఎన్నికల విధులు నిర్వహించినందుకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ




జితేందర్ రెడ్డిని జాతీయ ఎన్నికల సంఘం ఉత్తమ ఎలక్టరల్ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ అవార్డును జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఉత్తమ ఎలక్టోరల్ అవార్డు ను ఏసీపీ అందుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పోలీస్ డిజిపి జితేందర్ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఏసీపీ కి అభిందనలు తెలిపారు

# అర్హులందరికీ పథకాలు అందిస్తాం

## -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

*నెక్కొండ, జనవరి 25, ప్రభాతవార్త*

అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందిస్తామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శనివారం గ్రామ సభ దీక్షకుంట్ల గ్రామంలో నిర్వహించగా అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ



రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు అమలులో భాగంగా అర్హులైన వారికి ఇల్లు లేని పేద ప్రజలకు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రేషన్ కార్డు, రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించిన దరఖాస్తుల ప్రజల నుండి స్వీకరించి అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందిస్తామన్నారు. పథకాల్లో పేర్లు రాని వారు అధైర్య పడవద్దని మళ్లీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. విడుదతల వారిగ అందరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వదంతులు నమ్మి మోసపోవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ఆరు గ్యారంటీలు ప్రతి ఒక్క నిరుపేద దరిచేరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, ఆర్డీవో, ఎంఆర్వో, పంచాయతీ సెక్రటరి, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

## - మున్సిపల్ వైస్ చైర్మన్

*నర్సంపేట, జనవరి 25, ప్రభాతవార్త*

యువత చదువులతో పాటు క్రీడల్లో రాణించడం ద్వారా ఉజ్వల భవిష్యత్తును అందిపుచ్చుకోవచ్చని నర్సంపేట మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి అన్నారు. యువ యూత్ సర్వాపురం ఆధ్వర్యంలో 24 జట్టులు పాల్గొనగా ఫైనల్ మ్యాచ్‌లో గెలుపొందిన విజేత సురేష్ మొదటి బహుమతి, 60,116 నగదును అందజేశారు. రెండవ బహుమతి విజేత యంగ్ బ్లడ్ నర్సంపేట టీంకు 30016 నగదు షీల్డ్‌లను శీలం ఎల్లగౌడ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడల నిర్వాహకులు బీఆర్ఎస్ ప్రట్టణ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, రామవరం మాజీ సర్పంచ్ కొడారి రవి, శీలం భాను, ప్రసాద్, మునిగాల రాజురెడ్డి, దుబ్బాక నరసింహారెడ్డి, పుట్టపాక దేవరాజ్, కొంకీస ముఖేషన, యువ యూత్ సభ్యులు సర్వాపురం నర్సంపేట పట్టణ క్రీడాకారులు అభిమానులు పాల్గొన్నారు.




# వరంగల్ తూర్పు మహిళా డిగ్రీ కళాశాలను సందర్శించిన మంత్రి కొండా సురేఖ...

*జనవరి 25, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*

రంగశాయిపేట లోని వరంగల్ తూర్పు సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలను మంత్రి కొండా సురేఖ గారు సందర్శించి, ముందుగా కళాశాలలోని వంటశాలను తనిఖీ చేశారు. తర్వాత విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ చదువు మంచి భవిష్యత్తుకు మార్గ నిర్దేశం చేస్తుందని, ఉన్నతమైన స్థానాల్లో నిలబెడుతుందని, స్వశక్తితో జీవించే ఆత్మస్థైర్యం కలిగిస్తుందని, విద్యార్థులు సుహృద్భావ పోటీ తత్వాన్ని అలవర్చుకుని చదువు కోవాలని, సెల్ ఫోన్స్ కు దూరంగా ఉండాలని విలువైన సమయాన్ని చదువు కోసం వెచ్చించి మీరు కలలుగన్న మంచి జీవితాన్ని సొంతం చేసుకోవాలని సూచించారు. విద్యా ర్థులు స్వేచ్ఛగా వారి ఆలోచనలను తల్లిదండ్రులతో, అధ్యాపకులతో పంచుకునే అవకాశం ఈ తరానికి ఉందని , కాబట్టి వారికి నచ్చిన కోర్సు ను ఎంచుకొని బాగా చదువుకోవాలని తెలిపారు. కళాశాలకు సొంతభవనం లేనందున భవనం ఏర్పాటు కోసం భూమి కేటాయించి




భవన నిర్మాణం ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటానని తెలియజేశారు. కలెక్టర్ సత్య శారద విద్యార్థులతో ముచ్చటించి మంచి వాతావరణంలో చదువుకొన సాగిస్తున్నారని విద్యా మరియు మంచి భోజనం లభిస్తుందని ,మంచి ఆలోచనలు మరియు భవిష్యత్తుపై అవగాహన విద్యార్థులు కలిగి ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 42వ డివిజన్ కార్పొరేటర్ చందన పూర్ణచందర్, ఎమ్మార్వో బి .నాగేశ్వరరావు, మల్టీ జోనల్ వన్ ఆఫీసర్ శ్రీమతి అలివేలు, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి, కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ వి. రాధిక, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏకశిల విద్యాసంస్థల వార్షికోత్సవ వేడుకలు

## హాజరైన ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు,నాయిని రాజేందర్ రెడ్డి ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు

*ఐనవోలు,ప్రభాతవార్త*

మండలంలోని పున్నెలు క్రాస్ రోడ్ సమీపంలో గల ఏకశిల ఈ టెక్నో స్కూల్లో విద్యాసంస్థల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు,వరంగల్ వెస్ట్ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి అధ్యక్షత నిర్వహించారు.ఈ సం దర్భంగా ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు మాట్లాడుతూ నేటి విద్యార్థులే రే పటి నాయకులు,విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు,ఆవిష్కర్తలు అని మ న దేశ భవిష్యత్తుకు రూప శిల్పులు గా విద్యార్థుల పాత్ర బలమైనదని, క్రమశిక్షయుత జీవితమే ఉజ్వల భవిష్యత్వుకు నాంది అన్నా రు. సాంకేతికత,సైన్స్ లో ఆవిష్కరణల నుండి సామాజిక పురోగతి వరకు, విద్యార్థులదే ఘనమైన పాత్ర అని అన్నారు. కష్టపడి మీరు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడమే గెలుపు కాదని, ఆ గెలుపు ఓ నలుగురికి ఉపయోగపడినప్పుడు అదే అస లైన విజయం అన్నారు.ఎంత ఎ త్తుకు ఎదిగిన ఒదిగి ఉండాలనే ల క్షణం ప్రతి ఒక్కరు అలవర్చుకో వాలన్నారు.అనంతర ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లా డుతూ విద్యార్థి జ్ఞానం పట్ల ఎంతైతే నిబద్ధతతో ఉంటారో దేశ భవిష్య త్తు పట్ల అంతే నిబద్ధతతో ఉండాల ని హితవు పలికారు.బాల్యం చాలా అమూల్యమైనదని ,మంచి అలవా ట్లు, సత్ప్రవర్తన కలిగి భారత పౌ రుడిగా దేశానికి సేవ చేసే దిశగా అడుగులు వేయాలని హితవు పలికారు. ఏదైనా సాధించాలని సంక ల్పం ఉన్న వారు మొదట తమ బలహీనతలపై యుద్ధం ప్రకటించినప్పుడే విజయం తమ వాకిట్లో ఉంటుందని పునరు ద్ఘాటిం చారు. సమాజం నీకేమిచ్చిందని కాదు సమాజానికి నువ్వేం చేసావని ఆలోచన దృక్పథం పెంపొందిం చుకోవాలన్నారు. ఏదైనా లక్ష్యాన్ని చేరుకోవాలని మొదలు పె ట్టినప్పు డు ఎంతైతే పట్టుదలతో ఉంటామో ఆ పట్టుదల అనేది లక్ష్యం చేరే వరకు అంతే ఉండాలే కాని, లక్ష సాధనలో అలసత్వం పనికిరాదని తెలిపారు.ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ మా ఏకశిల విద్యా సంస్థలు విద్యార్థుల, తల్లిదండ్రుల కలలకు, అవకాశాలకు, ఆశలకు, ఆశయాలకు నిలయాలని తెలిపారు. నిత్య నూతన ఒరవడితో, మంచి ఫలితాలతో,ఒక ప్రత్యేక శైలితో ముందుకు వెళ్తున్నాయని తెలిపారు. ప్రతి విద్యార్థి తాను జీవితంలో స్థిరపడడానికి కావలసిన వనరులు తమ ముందు ఎన్నో రకాలుగా ఉంటాయని కానీ వాటిని గుర్తించి, సద్వినియోగం చేసుకొని ఆ దిశగా పయనించి నప్పుడే గెలుపు బావుట ఎగరేస్తా రని అన్నారు. మీ యొక్క లక్ష్య సాధనలో, మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్నకలలను నెరవెర్చుటలో , మీ ఉజ్వల భవిష్యత్తుకై ఏకశిల విద్యాసంస్థలు ఎల్లప్పుడు ముం దుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీ బేతి కొండల్ రెడ్డి, బి.శివప్రసాద్, తేజ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ శ్రీ జు.జు. రమణ రెడ్డి గారు,ప్రిన్సి పాల్ లీదీ. బాబా ,వైస్ ప్రిన్సి పాల్ రీ. రవికిరణ్ గారు, రీ బిక్షపతి గారు, గి. దీపక్ గారు, తి.లవకుమార్ గారు, జు.మణి కుమార్ గారు, అకాడమిక్ ఇంచార్జ్ కే శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విధ్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు





# డెయిరి ని సందర్శించిన విదేశీయులు

*భీమదేవరపల్లి జనవరి 25 ప్రభాతవార్త:*

ముల్కనూర్ మహిళా డైరీ ని ఫ్రెంచ్ దేశీయులు సందర్శించారు. శనివారం రోజున అగ్రిపాస్ అగ్రి టూర్ నుండి 50 మంది నుంచి నేషనల్స్ డైరీ యొక్క స్థాపన విధానం డైరీ వల్ల సభ్యులకు కలిగే లాభాలు, సభ్యులకు సబ్సిడీ ,పాడి పశువుల సంరక్షణ సేవలు, డైరీ ప్లాంట్ ప్రాసెసింగ్ విభాగం పాల పరీక్ష పద్ధతులు గురించి డైరీ మేనేజర్ భాస్కర్ రెడ్డి వివరించారు. గేదల వద్ద పాలు తీయ విధానం గడ్డి విత్తనాలు సాగు విధానం గురించి తెలుసుకున్న అనంతరం మహిళా డైరీ సక్సెస్ విధానాన్ని ఫ్రెంచ్ దేశీయులు అభినందించారు.





# మావోయిస్టు నేత దామోదర్ సేఫ్‌సౌత్ సబ్ జోనల్ బ్యూరో అధికార ప్రతినిధి సమత ప్రకటన

*వరంగల్ క్రైమ్ , ప్రభాత వార్త*

భారత కమ్యూనిస్టు (మావోయిస్టు) పార్టీ తెలంగాణ రాష్ట్ర కమాండర్ దామోదర్ అలియాస్ చోక్కారావు బతికే ఉన్నాడని మావోయిస్టు పార్టీ నేత ప్రకటించారు.ఈ మేరకు మవోల సౌత్ సబ్ జోనల్ బ్యూరో అధికార ప్రతినిధి సమత శనివారం ప్రెస్ నోట్ విడుదల చేశారు.చత్తీస్‌గఢ్ దక్షిణ బస్తర్ కాంకేర్, మారేడుబాక అడవుల్లో మావోయిస్టులకు, పోలీసులకు మధ్య ఇటీవల ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి దామోదర్ అలియాస్ బడే చొక్కారావు మృతి చెందినట్లు జరుగుతున్న ప్రచారాన్ని మావోయిస్టు పార్టీ ఖండించింది. ఈ ఎన్‌కౌంటర్‌లో బడే చొక్కారావు అలియాస్ దామోదర్ చనిపోలేదని స్పష్టం చేసింది.



పోలీసులు కావాలనే ఫేక్ లెటర్ క్రియేట్ చేశారని మావోయిస్టు పార్టీ ఆరోపించింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మరణించారని వారిలో నలుగురు మావోయిస్టులు కాగా మరో నలుగురు గ్రామస్తులు ఉన్నారని వివరించింది. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర, రాష్ట్ర బలగాలు అరాచకం సృష్టిస్తున్నాయని మావోయిస్టు పార్టీ నేత సమత ధ్వజమెత్తారు. జనవరి 16,17 వ తేదీల్లో 8 వేల మంది భద్రతాబలగాలతో 4 గ్రామాలపై దాడులకు పోలీసులు పాల్పడ్డారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. జనాల్లో అయోమయం సృష్టించేందుకు పోలీసులు ప్రయత్నం చేశారని విమర్శించింది. పోలీసులు బూటకపు ప్రకటనలు చేయడాన్ని తప్పు పట్టారు. దామోదర్, ఇతర సహచరులు క్షేమంగా ఉన్నారని స్పష్టం చేసింది.క్యాడర్ ఆత్మ స్థైర్యం,మనో బలాన్ని దెబ్బ తీసే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. మావోయిస్టు నక్సల్స్ కోసం పోలీసులు సాగిస్తున్న మారణకాండను తప్పు పట్టారు. దీంతో దామోదర్ అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.

# బిజెపిని చేరిన బిఆర్ఎస్ నేత

*భీమదేవరపల్లి జనవరి 25 ప్రభాతవార్త:*

మండల టిఆర్ఎస్ నేతను బిజెపిలో చేరారు. శనివారం రోజున మండల టిఆర్ఎస్ నేత ఉద్యమకారుడు అయిన సిద్ధ మల్ల రమేష్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ కండువా కప్పి ఆహ్వానించారు.. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి అనునిత్యం ప్రజా సేవలో ఉండి మోడీ ప్రభుత్వానికి ఆకర్షితమై బిజెపి పార్టీలో చేరినందుకు కేంద్రమంత్రి బండి సంజయ్ శాలువా కప్పి అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్, గండు సారయ్య తదితరులు పాల్గొన్నారు



# నేడు అట్టహాసంగా సంక్షేమపథకాల అమలుకు శ్రీకారం

**- అధికారులకు దిశా నిర్దేశం**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టనున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్)కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయభరోసా పథకాలను రేపటి నుంచి శ్రీకారం చుట్టడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా షేక్.ప్రతీమండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి శనివారం మధ్యాహ్నాం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమపథకాల అమలుకోసం చేపట్టాల్సిన చర్యలగురించి తెలియజేశారు.అనంతరం అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ జూమ్ మీటింగ్ ద్వారా సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమపథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతీమండలంలో ఒకగ్రామం చొప్పున ఎంపిక చేసుకోవాలన్నారు.ఎంపిక చేసిన ప్రతీగ్రామంలోనూ పథకాల ప్రారంభోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేదిక, షామియానా, తాగునీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లను చేయాలన్నారు. ప్రజాప్రతినిధులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించాలని, మధ్యాహ్నాం ఒంటిగంటకు సంక్షేమపథకాల అమలుకు శ్రీకారం చుట్టాలన్నారు. ఎంపిక చేసిన గ్రామంలోనే నాలుగు పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ఒక్కో పథకానికిగాను ప్రత్యేకంగా ఒక్కో బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార భద్రత కార్డులకు తహసీల్దార్ నేతృత్వంలో, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపీడీఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి నేతృత్వంలో, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి గాను ఏ.పీ.ఓ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను నియమించాలని సూచించారు.మండలప్రత్యేక అధికారులు ఓవరాల్ ఇంచార్జీలుగా వ్యవహరిస్తూ నాలుగు సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.గ్రామాలకు వెళ్ళడానికి ముందే ఆయా పథకాలకు సంబంధించిన లబ్దిదారుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. ప్రభుత్వమార్గదర్శకాలకు అనుగుణంగా జాబితాలో నూటికి నూరుశాతం అర్హులు మాత్రమే ఉండేలా సరి చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనర్హులు ఉండకూడదని అన్నారు.గ్రామంలోని అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా తప్పనిసరి లబ్ది చేకూరేలా చొరవచూపాలని అన్నారు. అదేసమయంలో అనర్హులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఎలాంటి విమర్శలు, ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతీఒక్కరికి సంక్షేమపథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూడాలన్నారు.ఈజూమ్ సమీక్షలో జెడ్పీ సీఈఓ మాధురీషా, డిప్యూటీ సీఈఓ సరిత, ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్‌నాయక్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, అన్నిమండలాల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్‌లు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటుహక్కు

**- ప్రతీఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటుహక్కు అని, ఓటుహక్కు కలిగిన ప్రతీఒక్కరు తమఓటును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో 15వ జాతీయఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు పింకేష్ కుమర్, రోహిత్ సింగ్, డీసీపీ రాజమహేంద్రనాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా అందరికీ జాతీయఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాది నిర్వహించిన పార్లమెంట్, ఎంఎల్సీ ఎన్నికలకు జిల్లాలో మొత్తం 865 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతంగా చేపట్టామన్నారు. జిల్లాలో 7 లక్షల 62 వేల మంది ఓటర్లుగా నమోదై ఉన్నారని, ఇందులో యువ ఓటర్లు పదిహేనువేల మంది ఉన్నారని, వయోవృద్ధుల ఓటర్లు నాలుగు శాతం వరకు ఉన్నారని, స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి మండలంలో ఓటు హక్కు గురించి ఓటరుకు అవగాహన కల్పించామని వివరించారు.జిల్లాలోని ప్రతీపాఠశాల, కళాశాలల్లో నిర్వహించే ప్రత్యేక క్యాంపెయిన్‌ల ద్వారా, ఎన్నికల కమిషన్ పోర్టల్ ద్వారా, ఓటరుయాప్ ద్వారా, 1950 టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా, బూత్‌స్థాయి కేంద్రాల ద్వారా కొత్త ఓటరుగా, అలాగే ఎవరికైనా ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే కూడా నమోదు చేసుకోవచ్చని వెల్లడించారు.ఈ ఏడాది థీమ్ వచ్చేసి నథింగ్ లైక్ ఓటింగ్.. ఐ ఓట్ ఫర్ సూర్ అనే నినాదంతో ప్రజాస్వామ్యంలో ఓటుకు మించి ఏదీలేదు.. ఖచ్చితంగా నేను ఓటు వేస్తాను అనే ఉద్దేశమని పేర్కొన్నారు.భారతదేశం.. విభిన్నసంస్క ృతి, సంప్రదాయాలతో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా అవతరించిందన్నారు. ఇంతటి ఘనతగల భారతదేశంలో ఓటుహక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలన్నారు.రాబోయే పంచాయతీ, మునిసిపల్ ఎన్నికల్లో అర్హులైన ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా యువత, వివిధవర్గాలకు చెందినవారు ఎక్కువగా పాల్గొనాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు.అనంతరం అదనపు కలెక్టర్లు, డీసీపీలు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది శక్తిమంతమైన ఆయుధమని, ఓటును అమ్ముకోకుండా బాధ్యతగా ఓటును వేయాలని తెలిపారు.అనంతరం ఓటు ప్రాముఖ్యతపై యువ, వయోవృద్ధుల ఓటర్లు ఉపన్యాస సందేశాన్ని ఇచ్చారు.అదే విధంగా జిల్లాఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, ప్రజలు, విద్యార్థులు, తదితరులు ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఈ మేరకు కొత్తగా నమోదైన యువఓటర్లకు వచ్చిన ఓటరు కార్డులను అందించారు. అలాగే బూత్ స్థాయి సిబ్బందికి మొమెంటోలతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు.అంతకుముందు ఓటరుదినోత్సవం నేపథ్యంలో సాంస్కృతిక సారథి కళాకారులు ఓటు హక్కుపై పాడిన పాటలు ఎంతగానో స్ఫూర్తిని నింపాయి. ఈ కార్యక్రమంలో స్పెషల్‌డిప్యూటీ కలెక్టర్ వి.సుహాసిని, ఆర్డీవో గోపీరాం, డీఆర్డీఓ వసంత, తహసీల్దార్ హుస్సేన్, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, వివిధ శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికారులు, సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థులు, వయోవృద్ధులు, ప్రజలు, పాల్గొన్నారు.



## క్రీడలతో మానసిక ఉత్తేజం

*రఘునాథపల్లి, జనవరి 25 ప్రభాతవార్త :*

క్రీడలు మానసిక ఉత్తేజాన్ని నింపుతుందని క్రీడలవలన మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటారని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, రఘునాథపల్లి ఎస్ఐ డి.నరేష్ యాదవ్ అన్నారు. శనివారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ బక్కయాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండలస్థాయి కబడ్డీ క్రీడలను రాంబాబు, ఎస్సై నరేష్ లు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులనుద్దేశించి వారు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలలో రాణించాలని రఘునాథపల్లి మండలం రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో ఎదగాలని చెప్పడం జరిగింది. క్రీడలను పోటీ తత్వంగా మాత్రమే తీసుకోవాలన్నారు. అనంతరం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోళ్ల రవి, జిల్లా సాయకులు నామాల బుచ్చయ్య, మేకలనరేందర్, గాదె మహేందర్ రెడ్డి, చెంచురమేష్, మినుముల వెంకట్ రెడ్డి, సుదీర్, గడ్డమీది కిరణ్ గౌడ్, సుధాకర్, మెరుగు కర్ణాకర్, ముక్క పరశురాములు,ఎడమ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## మహిళల ఆర్థికాభివృద్ధికి సౌరవిద్యుత్‌ప్లాంట్ల ఉత్పత్తి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

మహిళల ఆర్థికాభివృద్ధికి సౌరవిద్యుత్‌ప్లాంట్ల ఉత్పత్తి ద్వారా పరిపుష్టి సాధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మోడల్ సౌర



విద్యుత్ గ్రామాలను ఎంపిక చేసేందుకు గాను డీఎల్ఆర్సీ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల ఆర్థికాభివృద్ధి కోసం సౌర విద్యుత్ ప్లాంట్ల ఉత్పత్తి ద్వారా పరిపుష్టి సాధించడానికి కృషి చేస్తోందని, ఇందుకుగాను ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశామని, ఆ కమిటీలో జిల్లా కలెక్టర్ ఛైర్మన్ గా, జెడ్పీ సీఈఓ కన్వీనర్ గా, ఎల్డీఎం, విద్యుత్ ఎస్ఈ, తెలంగాణ రెడ్కో జిల్లా మేనేజర్ సభ్యులుగా ఉంటారని వివరించారు.పీఎం సూర్య ఘర్ పథకం కింద జిల్లాలో 142 దరఖాస్తులు వచ్చాయని, ఈ ప్రాజెక్టులో భాగంగా 1.66 మెగా యూనిట్లు ఉత్పత్తి అవుతుందని, దానికి గాను లబ్దిదారులకు ఏటా 49లక్షల ఆదాయం వస్తుందని వెల్లడించారు. అలాగే మోడల్ సోలార్ విలేజ్ ఎంపికకు ప్రతిపాదనలు తయారు చేయలని సూచించారు.పీఎం కుసుమ్ పథకంలో భాగంగా జిల్లాలో ఇప్పటివరకు 370ఎకరాల ప్రభుత్వ భూములను గుర్తించామని, దీనిలో 12మెగావాట్ ల సౌర విద్యుత్ ప్లాంట్ లను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. జెడ్పీ సీ ఈఓ మాధురీ షా, ఎల్డీఎం శ్రీధర్, విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, తెలంగాణ రెడ్కో జిల్లా మేనేజర్ మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి వార కల్యాణం

*చిల్పూర్, జనవరి 25 ప్రభాతవార్త :*

చిల్పూర్ మండలకేంద్రంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం పురస్కరించుకుని స్వామివారి వారకళ్యాణం వేదమంత్రోచ్ఛరణలతో అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారి కళ్యాణం తిలకించేందుకుగాను వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి అధికసంఖ్యలో భక్తులు హాజరయ్యారు. కళ్యాణం అనంతరం తీర్థప్రసాదాలు తీసుకున్నారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని అన్నప్రసాద దాతలు మల్లికుదుర్ల గ్రామానికిచెందిన చాడ విజయేందర్‌రెడ్డి-సరిత, మీదికొండకు చెందిన పొన్నం రాజు-స్రవంతి, హైదరాబాద్ వాస్తవ్యులు అన్నప్రసాద వితరణను అందచేశారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ధర్మకర్త మండలి సభ్యులు, ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ కె.మోహన్, అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

**నర్సంపేట, జనవరి 25, ప్రభాతవార్త**

నర్సంపేట గోపి కృష్ణ ఆగ్రో ఇండస్ట్రీస్‌లో నర్సంపేట డివిజన్ రోటరీ క్లబ్ అధ్యక్షుడు యుగంధర్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ శరత్ చంద్ర



చౌదరి చేతుల మీదుగా మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ గార్లపాటి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ తోట వైద్యానాథ్, సెక్రటరీ అకినేపల్లి రాజశేఖర్, జిల్లా రోటరీ క్లబ్ సభ్యులు మోతె జైపాల్ రెడ్డి, దేవనూరి అంజయ్య, మోతే జెపాల్ రెడ్డి, బాదం రంజిత్, ఇరుకు కోటేశ్వర్‌రావు, సైఫా సురేష్, సురేందర్, శివన్న, సురేష్, సుమన్, నామాల సత్యనారాయణ, ప్రణయ్, శ్రీరామ కిరణ్, తక్కలపెల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఓటర్ దినోత్సవ వేడుకలు

**నర్సంపేట, జనవరి 25, ప్రభాతవార్త**

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట(అటానమస్)లో ఎన్ఎస్ఎస్ విభాగం మరియు రాజనీతి శాస్త్రం విభాగంలో ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్




అధ్యక్షతన 15వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, ఏసీపీ కిరణ్ కుమార్, తాసీల్దార్ రాజేష్, డిటి రాజేశ్వర్‌రావు, డీఆర్డీఏ అధికారులతో పాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు, అధ్యాపకులు కళాశాల ఆవరణ నుండి ర్యాలీగా బయలుదేరి పాకాల చౌరస్తాలో మానవహారం ఏర్పడి తరువాత ఆర్డీవో ఉమారాణి మాట్లాడుతూ ఓటు యొక్క ప్రాముఖ్యతను ఓటరుగా తన యొక్క బాధ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించి ఎన్నికలలో తప్పనిసరిగా తన యొక్క ఓటును ఉపయోగించుకోవాలని ,ప్రజాస్వామ్యంలో ఓటు యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేస్తూ ప్రతిజ్ఞను చేచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ యువత ఓటు హక్కును ఉపయోగించుకొని రాజకీయ పునర్నిర్మాణంలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ జిల్లా కన్వీనర్ డాక్టర్ రాంబాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సంధ్య, రాజనీతి శాస్త్రం విభాగం అధిపతి ఎస్. కమాలకర్, శ్రీనివాస్‌తో పాటు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బైరి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ముగిసిన గ్రామ సభలు

**చెన్నారావుపేట, జనవరి 25, ప్రభాతవార్త**

మండలంలో గత ఐదు రోజుల పాటు కొనసాగిన గ్రామ సభలు శనివారంతో విజయవంతంగా ముగిసాయి ప్రజాపాలనలో భాగంగా నాలుగు సంక్షేమ పథకాలు ఎంపిక కోసం చేపట్టిన గ్రామ సభలలో భాగంగా చివరి రోజు అక్కల్‌చెడ, జీడిగడ్డతండా, కాల్‌నాయక్, పాపయ్యపేట, పదహారుచింతల్‌తండా, గొల్లబామతండా గ్రామాల్లో ఆయా గ్రామ ప్రత్యేక కార్యదర్శుల అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. మండలంలోని కొన్ని గ్రామాలలో స్వల్ప వాగ్వివాద ఘటనలు మినహా మిగతా గ్రామాల్లో అధికారులు, గ్రామ సభలను పూర్తి చేశారు. సభలు ముగియడంతో ఆశావాహులు సంక్షేమ పథకాలు ఎప్పుడు అందుతాయి అని ఎన్నో ఆశలతో ఉండిపోయారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉత్తీర్ణత శాతాన్ని పెంపొందించాలి

**దుగ్గొండి, జనవరి 25, ప్రభాతవార్త**

విద్యార్థులు ఉత్తీర్ణత శాతం పెంపొందించే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో శనివారం పేరెంట్స్



టీచర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య మధ్యాహ్న భోజనం, రవానా సౌకర్యం, పాఠ్యపుస్తకాలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. అనంతరం ప్రపంచ ఓటు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఓటు హక్కు చాలా విలువైందన్నారు. అనంతరం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుశీల, సునిత, మహేష్, సంధ్యారాణి, అహ్మద్, జుమ్మిలాల్, రజిని, కిరణ్‌కుమార్, లీలావతి, అరుణ, శ్రీనివాసులు, అరుణ, పీడీ ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళన చెందకూడదు అర్హులందరికి న్యాయం చేస్తం

**దుగ్గొండి, జనవరి 25, ప్రభాతవార్త**

అర్హులైన నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రేషన్ కార్డులు ఇందిరమ్మ గృహాలు అర్హులను ఎంపిక చేయడానికి నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని మండల ప్రత్యేకాధికారి సంగీత లక్ష్మి ఎంపిడివో డా.లెక్కల అరుందతి, ఎంఆర్వో రవిచంద్రారెడ్డి, ఎంఆర్వో రవిచంద్రారెడ్డి అన్నారు.



మండలంలోని లక్ష్మీపురం వెంకటాపురం, తొగర్రాయి, మల్లంపల్లి గ్రామాల్లో శనివారం ప్రజాపాలన గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఎక్కడ తమకు రావేమో అని ప్రజలు భయాందోళన చెందకూడదని అర్హులైన వారందరికి న్యాయం జరిగేలా చేస్తామన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, వలుసలు నివారించడానికి వ్యవసాయ కూలీల కుటుంబాలకు అండగా ఉండేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నిరుపేదలైన కుటుంబాలకు ప్రభుత్వం మనోధైర్యం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో మాధవి, ఏఈ జుమ్మిలాల్, డా.సోమశేఖర్, పంచాయతీ కార్యదర్శులు కొండాయిల్‌రెడ్డి, దిలీప్‌కుమార్, ఏఈవో వైజయంతి, రాజేష్, దేవేందర్, వైనాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




## నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

# విద్యార్థులకు దుస్తుల పంపిణి

**చెన్నారావుపేట, జనవరి 25, ప్రభాతవార్త**

మండలంలోని లింగాపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దాతలు శనివారం దుస్తుల పంపిణి చేపట్టారు. గ్రామానికి చెందిన కార్తికేయ ఇండస్ట్రీస్ యజమానులు విభూతి శివకుమార్ విభూతి సోమశేఖర్‌ర్లు తమకు బాల్యంలో విజ్ఞానాన్ని అందించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలపై



మక్కువతో విద్యార్థులకు ఒక జత ఏకరూప క్రీడా దుస్తులు(స్పోర్ట్స్ యూనిఫాం) ఒక జాత బూట్లు, నోట్ బుక్స్ ఉచితంగా అందజేశారు. సుమారు 45వేల రూపాయల విలువ కలిగిన ఈ వితరణను వారి సేవా సంఘం అయినటువంటి రోటరి క్లబ్ ఇంటర్నేషనల్ తరుపున వారు గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా అందజేశారు. పాఠశాల ఇంచార్జి హెచ్ఎం జయశ్రీ, అధ్యక్షతన జరిగిన సమావేశంలో రోటరి క్లబ్ జిల్లా గవర్నర్ శరత్ చౌదరి, కాట్రగడ్డ అసిస్టెంట్ గవర్నర్ గార్లపాటి శ్రీనివాస్, తెలంగాణ ప్రాంతీయ కార్యదర్శి తోట వైద్యనాథ్, నర్సంపేట రోటరీ క్లబ్ అధ్యక్షులు యుగేందర్ ఇరుకు కోటేశ్వరరావు, రంజిత్, రాహుల్, రాజశేఖర్, జయపాల్‌రెడ్డి, రాహుల్ మాజీ సర్పంచ్ తొప్పెట రమేష్, ఉపాధ్యాయులు ఇంద్ర కర్ణాకర్, పద్మ, రమరణయ్య, సురేష్, వీరస్వామి, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పీడీఎస్‌యుల రాష్ట్ర కార్యవర్గాల విలీన సభను జయప్రదం చేయండి

**నర్సంపేట, జనవరి 25, ప్రభాతవార్త**

ఖమ్మంలో జనవరి 28 పీడీఎస్‌యుల రాష్ట్ర కార్యవర్గాల విలీన సభను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్ కోరారు. శనివారం ఎస్ఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రగతీ శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్‌యు ఉస్మానియా యూనివర్సిటిలో పురుడుపోసుకొని నేడు దేశవ్యాప్తంగా పీడీత విద్యార్థుల పక్షాన పోరాడుతుందన్నారు. 50 సంవత్సరాల సుదీర్ఘ పోరాట వారసత్వం పీడీఎస్‌యు సొంతమన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు డివిజన్ నాయకులు మోహన్, క్రాంతి, అఖిల్, నాని, సందీప్, సురేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఖైదీల హక్కులపై అవగాహన సదస్సు

**నర్సంపేట, జనవరి 25, ప్రభాతవార్త**

పట్టణంలోని మహిళా కారాగారంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం సాయికుమార్ అధ్యక్షతన ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ వరంగల్ చైర్ పర్సన్ వి.బి.నిర్మల గీతాంబ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ క్షణికావేశంలో తెలిసి తెలియక చేసిన తప్పులకు శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు కారాగారంలో తమ తప్పులను గుర్తించి, తిరిగి పునరావృతం చేయకుండా చూసుకోవాలని తెలిపారు. ఇప్పటికైనా తమ ప్రవర్తనలో మార్పు రావాలని, శిక్షాకాలం పూర్తయ్యాక సమాజంలో మంచి పేరును తెచ్చుకునేలా మారాలని తెలిపారు. ఖైదీలకు వారి హక్కులను వివరించారు. ఆర్థిక స్థోమత లేని వారికి ఉచిత న్యాయవాధిని తామే సమకూర్చి, న్యాయం జరిగేలా సహకరిస్తామని తెలిపారు. బెయిల్ వచ్చే నేరాల క్రింద అరెస్ట్ అయిన వారు సూరిటీలను సమకూర్చుకొని బెయిల్ పొందవచ్చునని తెలిపారు. విచారణలో ఉన్న ప్రతీ ఖైదికి తమ కేసులను సత్వరం న్యాయంగా విచారణ చేసి పరిష్కరించాలని కోరి ప్రాథమిక హక్కు ఉంది అని తెలిపారు. ఖైదీలకు సమస్యలను చెప్పుకునే హక్కు, దానికి సరియైన పరిష్కారానికి పొందే హక్కు కలవని తెలిపారు. ఎటువంటి సమస్యలకైననూ న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకురావాలని, అందుకే ప్రతీ నెల ఖైదీల హక్కులకు భంగం కలగకుండా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌ని సందర్శింపచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి యం.సాయికుమార్, జైలు సూపరింటెండెంట్ కే.ఎన్.ఎస్.లక్ష్మి, శృతి, నర్సంపేట న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుట్టపాక రవి, ఏజీపీ సంజయ్‌కుమార్, జైల్ విజిట్ అడ్వకేట్ టి.సునీత తదితరులు పాల్గొన్నారు.



# గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని డా. బిఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో జాతీయ పతాక ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు. అనంతరం ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా



ప్రజలను ఉద్దేశించి ప్రసంగం, తదుపరి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులచే సాంస్క ృతిక కార్యక్రమాలు, ఉత్తమ సేవలందించిన జిల్లా అధికారులకు, సిబ్బందికి ప్రశంషా పత్రాలు అందచేయుట తరువాత ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలన, అసెట్స్ పంపిణీ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది ఉదయం 8.30 గంటలకు క్రీడా మైదానానికి చేరుకోవాలని ఆయన సూచించారు. మినిట్ టూ మినిట్ కార్యక్రమం సజావుగా జరిగేలా అనౌన్స్ మెంట్ చేయాలని చెప్పారు. అథితులకు ఏర్పాటు చేయు సీటింగ్ లో సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

*రేగొండ, జనవరి 25 ప్రభాతవార్త :*



ఒకపక్క ఆరోగ్య సమస్యలు, మరోపక్క భూ సమస్యలు తట్టుకోలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని పెద్దంపల్లిలో శనివారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బొద్దుల సదయ్య (60) తన తండ్రి సంపాదించిన భూమికోసం అన్న భార్య గొడవ పడుతుండడంతో గత కొన్ని లేదా పోలీస్ స్టేషన్లో చుట్టూ తిరుగుతున్నారు. గత ఏడాది నుండి ఆరోగ్యం బాగాలేక ఇబ్బందులు పడుతున్నాడు. తన కొడుకులిద్దరూ హైదరాబాదులో పనిచేసుకుంటూ జీవిస్తున్నారు. తను ఆరోగ్య సమస్యలను పట్టించుకోని వారు లేకపోవడం, భూ సమస్యలు పరిష్కారం కాకపోవడం మనస్థాపానికి గురై మృతి చెందినట్లు ఎస్సై ఎన్ సందీప్ కుమార్ తెలిపారు. మృతిని పెద్దకూతురు సునీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కలెక్టరేట్ ప్రాంగణం విద్యుత్ దీపాలతో అలంకరణ

**చిమ్మని చీకట్లో అంబేద్కర్**

*భూపాలపల్లి టౌన్, జనవరి 25, ప్రభాతవార్త:*



భూపాలపల్లి జిల్లా అధికారుల తీరు విస్మయానికి గురిచేస్తుంది.. గణతంత్ర వేడుకల సందర్భంగా జిల్లా అధికారులు జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని అద్దాల మేడల విద్యుత్ కాంతు లతో విరజిల్లేల ఏర్పాట్లు చేశారు.. కానీ కొన్ని నెలలుగా భూపాలపల్లి మున్సిపాలిటీ అధికారులు జిల్లా కేంద్రాన్ని చిమ్మని చీకట్లోనే ఉంచుతున్నారు.. భూపాలపల్లి పట్టణవాసులు ఎన్నిసార్లు పత్రికాముఖంగా మరియు అధికారుల నోటీసుల లో పెట్టిన నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారు.. జిల్లా కేంద్రాని పట్టించుకోకపోవడానికి కారణమేందని అంబేద్కర్ సెంటర్లో హైమస్ లైట్లు ఉన్న పట్టించుకున్న నాధుడే లేడనీ పలువురు పట్టణవాసులు ప్రశ్నలు లేవత్తుతున్నారు..

## విజేతలకు బహుమతుల ప్రధానం

*కోల్‌బెల్ట్, జనవరి25, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ 25వ క్రీడా వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు జీఎం రాజేశ్వర్‌రెడ్డి బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంకు పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి అద్యక్షత వహించగా సేవా ప్రసిడెంట్ సునిత రాజేశ్వర్‌రెడ్డి, ఎస్ఓటుజిఎం కవీంద్ర, అధికారులు టి వెంకట్రామిరెడ్డి, రామక్రిష్ణారెడ్డి, గుర్తింపు, ప్రాతినిద్య సంఘాల నాయకులు ఆసీఫ్‌పాష, బి మదుకర్‌రెడ్డి, క్రీడల గౌరవ కార్యదర్శి శ్రావన్‌కుమార్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## భూపాలపల్లి ఏరియా ఉత్తమ అధికారిగా డాక్టర్ గోపికృష్ణ

*కోల్‌బెల్ట్, జనవరి25, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియా ఉత్తమ అధికారిగా డాక్టర్ తోట గోపికృష్ణను ఎంపిక చేసినట్లు అధికార ప్రతినిధి మారుతి తెలిపారు. భూపాలపల్లి ఏరియా సింగరేణి ఆసుపత్రిలో 2007 నుండి రోగులకు మెరుగైన సేవలను అందిస్తున్న డాక్టర్ గోపికృష్ణఉత్తమ అధికారిగా ఎంపికయ్యారు. ఈనెల 26న కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగే సెంట్రల్ పంక్షన్‌లో ఉత్తమ అధికారిగా సన్మానం పొందనున్నట్లు వెల్లడించారు. భూపాలపల్లి ఏరియా ఉత్తమ అధికారిగా డాక్టర్ గోపికృష్ణ ఎంపిక కావటం పట్ల భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్‌రెడ్డి, ఎస్ఓటుజిఎం కవీంద్ర, ఏసిఎంఓ డాక్టర్ పద్మజ అభినందించారు.

## సింగరేణి పాఠశాలను సందర్శించిన జీఎం

*కోల్‌బెల్ట్, జనవరి25, ప్రభాతవార్త*



భూపాలపల్లి సింగరేణి పాఠశాలను జీఎం ఎడ్యూకేషన్ గుండా శ్రీనివాస్ శనివారం సందర్శించారు. ఈఎల్‌టిపి వారు నిర్వహించిన ఇంగ్లీష్ ఒలంపియాడ్ డిస్టిక్ 2వ లెవల్ సాధించి స్టేట్ లెవల్ అర్హత సాధించిన 9వ తరగతి విద్యార్థి జి హర్షవర్ధన్‌ను అభినందించారు. అదే విధంగా టిజీసీఎం కప్ క్రీడా విభాగంలో సెలెక్ట్ అయిన విద్యార్థులు వి సాయి వెంకట వర్షిత్, సిహెచ్ రిష్యంత్, వి చైత్ర స్టేట్ లెవల్ బహుమతులను సాధించగా అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ మారుతి, హెచ్‌ఎం ఝాన్సిరాణి తదితరులు పాల్గొన్నారు.

## మృత కుటుంబానికి ఆర్థిక సహాయం

*భూపాలపల్లి టౌన్, జనవరి25, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని పద్మశాలీ పరపతి సంఘం కృష్ణకాలనీ ప్రాథమిక సభ్యుడు అడిచర్ల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా సంఘం తరపున రూ. 30000 ఆర్థిక సహాయం అందజేశారు. సంఘం అద్యక్షులు భాగవతం బిక్షపతి, ప్రధాన కార్యదర్శి పేరాల రవి, కోశాధికారి కుసుమ కృష్ణమోహన్, గౌరవ సలహాదారులు తౌటం ప్రభాకర్, నాయకులు పాసికంటి శ్రీనివాస్, మంద రమేష్, వెల్దండి హనుమంతు, మాచర్ల శ్రీనివాస్, తౌటం అశోక్, కూరపాటి సంపత్, రాచర్ల శ్రావన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## జర్నలిస్టులకి మొదటి విడతలో ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి

**టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్, సెక్రటరీ సామంతుల శ్యామ్**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులకు అధికారులు ఇందిరమ్మ ఇండ్లను వెంటనే సాంక్షన్ చేసే విదంగా నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలు సపోర్ట్ చేయాలని తెలంగాణ రాష్ట్ర యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్, సెక్రెటరీ సామంతుల శ్యామ్ లు కోరారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో శనివారం మాట్లాడుతూ.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాల్లో పని చేస్తున్నటువంటి జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లకు అప్లై చేసుకున్నట్లయితే వెంటనే వారికి ఇండ్లను మంజూరు చేయడం కోసం అధికారులతో పాటు ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణరావు, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకరించి వారికి లబ్ధి చేకూరేలా సహాయం చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం నిరంతరం శ్రమించిన జర్నలిస్టులకు ఎన్నో ఆశలు చూపించిన అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొండి చేయి చూపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతరం వృత్తిపరమైన ఇబ్బందులను, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ.. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిధిగా ఉంటూ ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే జర్నలిస్ట్ వృత్తిని వారి మనుగడను కాపాడడం కోసం కనీసం ఈ ప్రభుత్వమైనా సంక్షేమ పథకాలు మొదటి దశలో జర్నలిస్టులకు అందే విధంగా చూడాలని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ సత్యనారాయణరావుకి ,మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి శ్రీధర్ బాబుని వారు అభ్యర్థించారు. అంతేకాకుండా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనం ఏర్పాటుకు సరైన స్థలాన్ని కేటాయించి భవన నిర్మాణం కోసం సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## రిటైర్డ్ ఉద్యోగి మృతి పట్ల సంతాపం

*భూపాలపల్లి టౌన్, జనవరి 25, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలో హెచ్‌ఎం గా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన మధురకవి వేణుగోపాల్ అకాల మృతి పట్ల ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రగాఢ సానుభూతిని సంతాపము ప్రకటించారు. ప్రభుత్వ టీచర్గా పని చేయడంతో పాటు సంఘంలో బాధ్యతలు నిర్వహించిన మధురకవి వేణుగోపాల్ మృతి సంఘానికి తీరనిలోటని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కట్టా రామచంద్ర మూర్తి అన్నారు . ప్రభుత్వం ద్వారా వచ్చే బెనిఫిట్స్ సకాలంలో అందజేయాలని జిల్లా ఉన్నతాధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల ఐలయ్య నాయకులు గాదం పోచయ్య , దన్సింగ్ నాయక్ ,రామ్ నాయక్, బండి రాజమోళి తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న చరవాణిని అందించిన కండక్టర్

*భూపాలపల్లి రూరల్, జనవరి 25, ప్రభాతవార్త :*

భూపాలపల్లి ఆర్టీసీ కండక్టర్ మానవత్వం చాటుకున్నాడు.. కాలేశ్వరం నుండి హన్మకొండ కు వెళ్తున్న బస్సులో ఎక్కిన ప్యాసింజర్ తన మొబైల్ ఫోన్ బస్సులోనే మర్చి వెళ్లిపోయాడు. కొద్దిసేపటికి కండక్టర్ గమనించి ప్రయాణికులు వివరాలు తెలుసుకొని అతడికి భూపాలపల్లి బస్టాండ్ ఆవరణలో తిరిగి అతని చరవాణిని అప్పగించాడు. కండక్టర్ సతీష్ ఆర్టిసి కానిస్టేబుల్ రజనీకాంత్, ట్రాఫిక్ గైడ్ అశోక్ పాల్గొన్నారు.



# సంపూర్ణ సురక్ష కేంద్రం ద్వారా మందుల పంపిణీ

**-జిల్లా వైద్యాధికారి**

**డాక్టర్ మురళిధర్**

*మహబూబాబాద్,జనవరి25,ప్రభాతవార్త:*

సంపూర్ణ సురక్ష కేంద్రం ద్వారా హెచ్.ఐ.వి, సుఖ వ్యాదులకు ఒకేచోట ఉచితంగా మందులు లభిస్తాయని అదేవిధంగా కన్సల్టేషన్ చికిత్స ఇతర సంబందిత సేవలు కూడా ఉచితంగా అందుతాయని మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళిధర్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని వైద్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష



సమావేశంలో వారు మాట్లాడుతూ హెచ్.ఐ.వి, సుఖ వ్యాదుల బారిన పడే ప్రమాదం ఉన్న వారు, హెచ్.ఐ.వి నెగిటివ్ ఉన్నప్పటికీ వ్యాదులకు దారితీసే ప్రమాదకర ప్రవర్తన పద్ధతులు పాటించేవారిని గుర్తించి పరీక్షలు నిర్వహించి పాజిటివ్ వచ్చిన వారికి చికిత్స అందించాలని తెలిపారు. హెచ్.ఐ.వి సోకిన వ్యక్తుల పట్ల వివక్షత చూపడం చట్టరిత్య నేరమని అలా చేసిన వారికి కనీసం మూడు నెలల నుండి రెండేళ్ల వరకు జైలుశిక్ష విదించడం జరుగుతుందన్నారు. హెచ్.ఐ.వి స్క్రీనింగ్ అవసరమైన వారికి చేస్తున్నామని దాని కచ్చితత్వం కోసం సంపూర్ణ సురక్ష కేంద్రానికి తీసుకొచ్చి నిర్ధారించాల్సి ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ విజయ్, డాక్టర్ శ్రావణ్‌కుమార్, కొప్పు ప్రసాద్, జ్యోతి, రమేష్, కె.వి రాజు, రామకృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ శతాబ్ధి ఉత్సవాలు

**-మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ విగ్రహావిష్కరణ**

*మహబూబాబాద్,జనవరి25,ప్రభాతవార్త:*



సిపిఐ పార్టీ ఏర్పడి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా శనివారం సిపిఐ శతాబ్ధి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ నియోజకవర్గంగా ఏర్పడ్డాక తొలి ఎమ్మెల్యేగా పనిచేసిన తీగల సత్యనారాయణ విగ్రహాన్ని ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్, ఎంపి పొరిక బలరాంనాయక్, ఎమ్మెల్యేలు భూక్య మురళినాయక్, కూనంనేని సాంబశివరావులు స్థానిక మూడుకోట్ల సెంటర్‌లో ఆవిష్కరించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మానుకోట నుండి తొలిసారిగా 1967లో ఎమ్మెల్యేగా ఎన్నికై నియోజకవర్గ పేదలకు భూ పంపిణీ చేపట్టారన్నారు. మంచినీటి సమస్య తీవ్రంగా ఉండడంతో ఫిల్టర్‌బెడ్ నిర్మించి మానుకోట ప్రజలకు మంచినీరు అందే విధంగా కృషిచేశారన్నారు. వారి జ్ఞాపకార్థంగా నేడు స్మారకచిహ్నాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. సిపిఐ రాష్ట్ర నాయకులు చాడ వెంకటరెడ్డి, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ కుటుంబ సభ్యులు, సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమ్మ సేవాసమితి క్యాలెండర్ ఆవిష్కరణ

*బయ్యారం,జనవరి25,ప్రభాతవార్త:*



తెలంగాణరాష్ట్ర కమ్మ సేవాసమితి క్యాలెండర్‌ను శనివారం బయ్యారం మండల కేంద్రంలో కమ్మ మహాజన సంఘం కార్యాలయంలో అధ్యక్షులు యార్లగడ్డ శేషగిరి రావు ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగవరపు రామకృష్ణ ప్రసాద్, కోశాధికారి కండెపునేని రత్నాకర్‌రావు, వరంగల్ కమ్మ సేవా సమితి సంఘం నాయకులు ఎలమంచిలి కృష్ణారావులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమ్మ మహాజన సంఘం మండల అధ్యక్షుడు యార్లగడ్డ శేషగిరిరావు, ప్రధాన కార్యదర్శి ఉప్పలపాటి బాబురావు, ఉపాధ్యక్షులు పుట్టగుంట సత్యనారాయణ, ట్రేజరర్ మాధవరావు, కమిటీ సభ్యులు హరినాద్‌బాబు, హనుమంత ప్రసాద్, కృష్ణారావు, వెంకటేశ్వర్లు, మధు, మాధవరావు, వెంకటేశ్వరరావు , తిరుపతిరావు, దినేష్, కపిల్ తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకులకు ముస్తాబైన కలెక్టర్ కార్యాలయం

*మహబూబాబాద్,జనవరి25,ప్రభాతవార్త:*

గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని నిర్వహించే వేడుకలకు కలెక్టరేట్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. విద్యుత్ కాంతులు విరజిమ్మేలా జాతీయ భావం పెంపొందేలా మూడు రంగుల లైటింగ్‌తో కార్యాలయాన్ని అలంకరించారు.

## సింగు సత్తెమ్మ ఆశయాన్ని కొనసాగించాలి

*మహబూబాబాద్ టౌన్,జనవరి25,ప్రభాతవార్త:*



సింగు నర్సయ్య సతీమణి సింగు సత్తెమ్మ ఆశయాన్ని నేటి యువత కొనసాగించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఇటీవల ఆమె మృతిచెందగా శనివారం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సింగు నర్సయ్య చేసిన పోరాటాల్లో తెరవెనుక నుండి సింగు సత్తెమ్మ ఇచ్చిన ప్రోత్సహంతోనే అనేక పోరాటాలను కొనసాగించారన్నారు. అనంతరం మున్సిపల్ సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిలని ఎమ్మెల్యే కూనంనేనికి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్‌సారథి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ జీవో 212, 112లను సవరించి నాటి పంచాయతీ నుండి మున్సిపల్ వరకు వివిధ కేటగిరిలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి ప్రతి నెల వేతనాలు లభించనందున కార్మికులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల పల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి, సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి, సింగు సత్తెమ్మ కుమారులు సింగు శ్రీనివాస్-అనురాధ, సింగు రమేష్-అమరావతి తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆత్మహత్యలన్ని కాంగ్రెస్ హత్యలే

**-ఏఐకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కె బాబన్న**

*మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి25,ప్రభాతవార్త:*



రాష్ట్రంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యలన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న హత్యలేనని ఏఐకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కె బాబన్న ఆరోపించిరాడు. శనివారం వారు మాట్లాడుతూ రుణమాఫి, రైతుభరోసా విషయంలో ప్రభుత్వం మోసం చేయడం వల్లనే రైతులు దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. రైతులు పిట్టాల్లా రాలిపోతుంటే ప్రభుత్వం కనీసం స్పందించడంలేదన్నారు. రాష్ట్రంలో ప్రజలు, రైతులు కష్టాలు పడుతుంటే ముఖ్యమంత్రి, మంత్రులు పక్క రాష్ట్రాల టూర్‌లో బిజిగా ఉన్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలు కంటతడి పెడుతున్నాయని ప్రభుత్వ అసమర్ధ పాలనకు ఇదే నిదర్శనమన్నారు. తక్షణమే రైతు రుణమాఫి చేసి రైతులను ఆదుకోవాలని, ఆత్మహత్యలకు పాల్పడ్డ కుటుంబాలకు ప్రతి కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రెషియా ఇవ్వాలని లేనియెడల ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు.

# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

*మహబూబాబాద్,జనవరి25,ప్రభాతవార్త:*



జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఆర్డివో కృష్ణవేణి, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డిలు మున్సిపల్ అధికారులు, సిబ్బంది, మెప్మా ఆర్పిలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఓటు వజ్రాయుధం లాంటిదని ఓటర్లందరు ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. 18సంవత్సరాలు నిండిన వారందరు ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్, తహాశీల్దారు భగవాన్‌రెడ్డి, మేనేజర్ శ్రీధర్, ఎఈ కుమార్, బిల్ కలెక్టర్ సింగు రమేష్, వార్డు కౌన్సిలర్‌లు, మెప్మా సిఎల్‌ఆర్‌పి ఉమ, ఆర్‌పిలు మంజుల, పద్మ, ప్రమీల, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కమ్మ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

*మహబూబాబాద్,జనవరి25,ప్రభాతవార్త:*



కమ్మ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను సంఘం రాష్ట్ర కార్యదర్శి జిఎస్‌ఆర్‌కె ప్రసాద్, రాష్ట్ర కోశాధికారి రత్నాకర్‌రావులు శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రావూరి మాధవరావు, నామ సైదులు, రాజేష్, లక్ష్మణ్‌రావు, వెంకటేశ్వర్లు, వంకాయలపాటి లెనిన్‌బాబు, ప్రభాకర్, రామచందర్ రావు, బాబు, చిగురుపాటి ఉపేందర్‌లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

*బయ్యారం,జనవరి25,ప్రభాతవార్త:*

మండలంలో ఇటీవల నర్సింగుల వీరన్నకు చెందిన 15గొర్రెలు కుక్కల దాడిలో మృతిచెందడం, కొత్త సోమిరెడ్డి పెంచుకుంటున్న 60నాటుకోళ్లు పిచ్చికుక్కల దాడిలో చనిపోవడంతో ఆ రైతులను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం పరామర్శించి ఓదార్చారు. జరిగిన నష్టంపై ఆరా తీసి ప్రభుత్వం తరుపున ఏమైనా సబ్సిడి ద్వారా సహాయం అందించగలమా లేదా అని అధికారులు తెలుసుకొని వారికి భరోసా కల్పిస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కుక్కల నిర్మూలనకు కావాల్సిన జాగ్రత్తలు పాటిస్తూ వాటి సస్యరక్షణ చర్యలు చేసే విధంగా అధికారులను ఆదేశించారు. సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు చెరుకుపల్లి నరేందర్, మండల అధ్యక్షుడు మండా నాగరాజు, తిరుమల ప్రభాకర్‌రెడ్డి, భూక్య ప్రవీణ్‌నాయక్, వేల్పుల శ్రీనివాస్, సూరం సుధాకర్‌రెడ్డి, తమ్మిశెట్టి వెంకటపతి, నర్సయ్య, వీరస్వామి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనది

నెల్లికుదురు/నర్సింహులపేట,జనవరి 25, ప్రభాతవార్త

ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని, ఓటున్న ప్రతి ఒక్కరికి ఓటు ఓ వజ్రాయుధంతో సమానమని నెల్లికుదురు తహశీల్దార్ కోడిచింతల రాజు,నర్సింహులపేట తహశీలార్ నాగరాజు అన్నారు.శనివారం ఓటర్ల దినోత్సవంను పురస్కరించుకుని అయా మండల కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించి అంబేద్కర్ సెంటర్లో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్బంగా వారు వేర్వేరుగా అయా మండలాల్లో మాట్లాడుతూ... 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. యావత్తు భారతదేశంలో జనవరి 25న ప్రతి సంవత్సరం జాతీయ ఓటర్ల దినోత్సవంను జరుపుకుంటామని,ఓటరు దినోత్సవంలో భాగంగా ఓటు హక్కు,ప్రజాస్వామ్య వ్యవస్థలపైన ప్రజలకు,విద్యార్థులకు అవగాహన కలిగించేలా ఎన్నికల కమీషన్ కొన్ని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. అయా కార్యక్రమాల్లో నెల్లికుదురులో డిటి తరంగిణితోపాటు కళాశాల,పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, నర్సింహులపేటలో ఎంఈఓ రామ్మోహన్‌రావు,డిటి సంజీవ,ఆర్ఐ అకిల్‌లతోపాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





**తొర్రూరులో...**

ఓటు ప్రజాస్వామ్య సమాజంలో అత్యంత శక్తివంతమైందని ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నవయు విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వీరన్న నాయక్ అన్నారు.యువజన అధికారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం,వరంగల్ జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్,సూపరిండెంట్ బానోతు దేవిలాల్ ఆదేశాల మేరకు జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని తొర్రూరు డివిజన్ కేంద్రంలోని సమత డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటింగ్ సిస్టం పైన క్విజ్ పోటీలను నిర్వహించారు.ప్రతిభ కనబరిచిన బి.శ్రీజ, పి.మహేష్, బి.మహేష్,సిహెచ్ రచన,బి మధులత,ఎం హర్షిత లకు కళాశాల ప్రిన్సిపాల్ వెంకన్న చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ నీటిని అందించాలని ధర్నా

నెల్లికుదురు,జనవరి 25, ప్రభాతవార్త



ఎస్సారెస్పీ అధికారుల నిర్లక్ష్యంతో కాలువద్వార నీరు రావడం లేదని తక్షణమే సంబంధిత ఎస్సారెస్పీ అధికారులపై చర్యలు తీసుకుని కాలువద్వార నీరు అందించి రైతుల పంటలను ఆదుకోవాలని కోరుతూ మండలంలోని జామ్లతండా గిరిజన రైతులు నెల్లికుదురు..మహబూబాద్ రోడ్డుపై బైటాయించి ధర్నా నిర్వహించిన సంఘటన శనివారం చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే రైతులు నెల్లికుదురు మాజీ సర్పంచ్ బిచ్యానాయక్,మాజీ వార్డు సభ్యులు సంతోష్, యాకుబ్, మంగిలాల్,వంతులు,రమేష్ మాట్లాడుతూ...మాకు నీరందించే ఈ ఎస్సారెస్పీ కాలువకు మాత్రమే నీరు రావడం లేదని,మిగితా అన్ని కాలువలకు నీరు వస్తుందని,ఈ విషయాన్ని ఎస్సారెస్పీ అధికారులు ఏఈ,డిఈలకు తెలిపినా ప్రయోజనం లేదని చివరకు పంటలు ఎండిపోతున్న క్రమంలో ధర్నాకు దిగాల్సి వచ్చిందని,ఇప్పటికైనా మాకు నీరందించే ఎస్సారెస్పీ కాలువకు నీటిని విడుదల చేసి పంటలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో పెద్దఎత్తున ధర్నా చేపడుతామని హెచ్చరించారు.

## ఎమ్మార్పిఎస్ మండల కమిటీ ఎన్నిక

చిన్నగూడూరు,జనవరి25,ప్రభాతవార్త

ఎమ్మార్పిఎస్ చిన్నగూడూరు మండల నూతన కమిటీని ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు పాలేపాక ఎల్లయ్యమాదిగ ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షులుగా తుడుం ప్రభాకర్‌మాదిగ, అధికార ప్రతినిధిగా జినక శేఖర్‌మాదిగ, ఉపాధ్యక్షునిగా మెట్టు మహేందర్‌మాదిగ, ప్రధాన కార్యదర్శిగా పాలేపాక పరుశరాములు మాదిగ, కార్యదర్శిగా కాంచనపెల్లి ఉపేందర్ మాదిగలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆకారపు సారయ్య, మల్లయ్య, గంగన్న, ఉప్పలయ్య, సూరయ్య, గణేష్,నాగరాజు,రాము,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలు మానసిక ఆనందాన్ని పెంపొందిస్తాయి.

తొర్రూరు,జనవరి 25,ప్రభాతవార్త

క్రీడలు విద్యార్థుల్లో మానసిక ఆనందాన్ని పెంపొందిస్తాయి అని వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రవీణ్ రెడ్డి అన్నారు.శనివారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని స్థానిక జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు వివిధ ఆటల పోటీలను నిర్వహించడం జరిగిందని విద్యార్థులకు చదువుతోపాటు వ్యాయామం చాలా అవసరమని అన్నారు.క్రీడలు విద్యార్థులలో నైతిక విలువలను పెంచుతూ చక్కటి క్రమశిక్షణకు దోహదం చేస్తాయని పేర్కొంటూ విద్యార్థి జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవడానికి చదువుతోపాటు క్రీడలు ఉపయోగపడతాయని,క్రీడల ద్వారా చక్కని శారీరక మానసిక ఆనందం పొందడం జరుగుతుందని విద్యార్థిని విద్యార్థులు ఆటలలో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాంసం దుకాణాలు బంద్

తొర్రూరు,జనవరి 25,ప్రభాతవార్త

జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా మాంసం దుకాణాలు బంద్ చేయాలని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ అన్నారు.శనివారం ఆయన మాట్లాడుతూ మోసం విక్రయాలకు పాల్పడే వ్యక్తుల పైన దుకాణాల పైన కఠిన చర్యలు తీసుకుంటాంమన్నారు.ఎక్కడైనా మటన్,చికెన్ షాపుల యజమానులు క్రయవిక్రయాలు జరిపినట్లు తెలిస్తే వారికి 5000 రూపాయల జరిమానా తో పాటు షాపును సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.

## పాఠశాలకు మైక్ సెట్ బహుకరణ

తొర్రూరు,జనవరి 25,ప్రభాతవార్త



తొర్రూరు మండలంలోని అమ్మాపురం జెడ్పిఎస్ఎస్ పాఠశాల పూర్వ విద్యార్థి ముద్దం పెద్దిరెడ్డి శిరీష దంపతుల తల్లిదండ్రులు ముద్దం సత్తిరెడ్డి ఎల్లమ్మల జ్ఞాపకార్థం సూరం ఉపేందర్ రెడ్డి సూచన మేరకు ముద్దం సోమిరెడ్డి శనివారం అమ్మాపురం జడ్పిహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయ బృందానికి మైక్ సెట్ అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మ వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు పెద్దిరెడ్డి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు వీరన్న,నాగ మల్లయ్య, సారయ్య, సునీత,గౌసియా మరియు ముద్దం విజయ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## గడ్డిమందు సేవించి మృతి

ఇనుగుర్తి,జనవరి 25, ప్రభాతవార్త



కొడుకు సెల్‌ఫోన్‌లో ఆటలాడుతూ కిందపడి పగిలినందుకు మందలించగా పురుగుల మందు సేవించిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..మండలంలోని రాముతండా పరిధిలోని రూప్లాతండాకు చెందిన నూనావత్ వెన్నెల (25) ఈనెల 2న తన కొడుకు సెల్‌ఫోన్‌తో ఆటలాడుతూ ఫోన్‌ను కిందపడవేయగా సెల్‌ఫోన్ పగిలిపోయింది.దీనితో కుమారుడిని తల్లి వెన్నెల కొట్టడంతో గమనించిన వెన్నెల భర్త నరేష్ కుమారున్ని ఎందుకు కొట్టావని మందలించాడు.ఈ క్రమంలో క్షణికావేశానికి లోనైన వెన్నెల అదే రోజు గడ్డిమందు సేవించగా గమనించిన స్థానికులు హుటాహుటినా వరంగల్ ఎంజిఎం అస్పత్రికి తరలించి నాటి నుండి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు మృతురాలు తల్లి భూక్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు కేసముద్రం ఎఎస్సై క్రిష్ణమూర్తి తెలిపారు.

## డిఎంఅండ్ఎచ్ఓ ఆకస్మీక తనిఖీ

నెల్లికుదురు,జనవరి 25, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రభుత్వ అస్పత్రిని జిల్లా వైద్య అధికారి (డిఎమ్‌అండ్ఎచ్.ఓ)శనివారం సందర్శించి ఆకస్మీక తనిఖీ నిర్వహించి,అస్పత్రిలో సిబ్బంది హాజరు పట్టికను,రికార్డుల నిర్వహణ,ఔషద వివరాల రికార్డును పరిశీలించారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ...అస్పత్రిలో రికార్డుల నిర్వాహణతోపాటు సిబ్బంది హాజరు,విధుల నిర్వహణపై సంతృప్తం వ్యక్తం చేస్తూ,సిబ్బంది అప్రమత్తంగా ఉండి రోగులకు మెరుగైనా సేవలు అందించాలని పలు సూచనలు,సలహాలు అందచేశారు.అస్పత్రిలో సిబ్బంది కొరతతోపాటు మౌళిక వసతుల కల్పన అవసరం ఉందని గుర్తించిన క్రమంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్యను తీర్చడానికి కృషిచేస్తామన్నారు. డాక్టర్ శారద తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కుర్చీలు అందచేత

ఇనుగుర్తి,జనవరి 25, ప్రభాతవార్త



వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజును పురస్కరించుకుని లయన్స్ క్లబ్ కేసముద్రం అధ్యక్షులు మామిడి అశోక్ ద్వారా మండలం లోని అయ్యగారిపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్ధులకు ఎమ్ఎం బాస్కర్‌రెడ్డి సమక్షంలో కుర్చీలు,వాటర్ బాటిల్స్,ఆట వస్తువులును శనివారం అందచేశారు.ఈ కార్యక్రమంలో జిపి కార్యదర్శి వాణి,ఏపిఏం శ్రీరామ్,కవిత,మామిడి సోమయ్య,లయన్స్ క్లబ్ సభ్యులు కటకం చంద్రశేఖర్,చిర్ర యాకాంతం,యర్నం శ్రీరాములు,బెజ్జం ప్రేమ్,చింత కరుణాకర్,బొల్లు సంపత్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ఆర్ఓ ప్లాంట్ అందచేత

ఇనుగుర్తి,జనవరి 25, ప్రభాతవార్త

మండలంలోని చిన్నముప్పారం జిల్లా పరిషత్ పాఠశాలతోపాటు ప్రాథమిక పాఠశాలకు సిఎస్ఆర్ ప్రోగ్రాంలో భాగంగా వైటెక్ సిస్టమ్స్ ఏసియ ప్రైవేట్ లిమిటేడ్ కంపెని డా.వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఉచితంగా రూ.1లక్ష 40వేల విలువైన ఆర్ఓ మినరల్ వాటర్ ప్యూరిఫయర్ ప్లాంట్‌ను కంపెని ప్రతినిధులు విజయ్ దామరచర్ల,మనిష్ గొరిశెట్టి,చైతన్య బిచ్చే హాజరై అందచేశారు.ఈ కార్యక్రమంలో స్పందన యాదవ్,పిఏసిఎస్ చైర్మెన్ గుండా వెంకన్న,ఎల్లయ్య,ఆది చందు,రాయిల ఉప్పలయ్య,పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల ఓటు బ్యాంక్ గా వాడుకుంటూ విస్మరిస్తున్న భూర్జవ పాలక రాజకీయ పార్టీలు తుడుందెబ్బ

*కొత్తగూడ జనవరి 25 ప్రభాత వార్త*

షెడ్యూల్ ఏరియాలో తమ రాజకీయ పబ్బం గడుపు కోవడం కోసం ఆదివాసులను ఓటు బ్యాంక్ గా మాత్రమే వాడుకుంటూ ఆదివాసుల విస్మరిస్తున్న భూర్జవ పాలక రాజకీయ పార్టీ లకు తగిన గుణపాఠం



చెప్పాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కుంజ నర్సింగరావు అన్నారు. మండల కేంద్రంలో మండల కన్వీనర్ ఈక విజయ్కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీ పదవులను మాత్రం వలస వాద గిర్జనేతరులకు కట్టపెడుతూ ఆదివాసీల పై రాజకీయంగా పెత్తనం చేసేందుకు ఉసిగొలపుతున్న భూర్జవ రాజకీయ పాలక పార్టీలు ఆదివాసీల ను పూర్తిగా విస్మరించడం సిగ్గుచేటని ఏజెన్సీ లో ఆయా పార్టీలకు ఆదివాసులు రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఆదివాసుల అభివృద్ధి కి దోహద పడని భూర్జవ రాజకీయ పాలక వర్గ పార్టీ లు ఆదివాసీలను విచ్ఛన్నం చేస్తూ ఆదివాసుల మనుగడను దెబ్బ తీస్తూ వలస వాద గిర్జనేతర వర్గాలనుకు ఆదివాసీల చట్టాలను ఉల్లంగించి ప్రభుత్వ సంక్షేమాలను అందిస్తామనడం చట్ట విరుద్ధమని అన్నారు.తెలిసినా రాజ్యాంగ సూత్రాలను అవహేళన చేయడమే అని పాలక వర్గ పార్టీలు వలసవాదులు కలసి ఆదివాసుల పై కొనసాగిస్తున్న దమణ కాండకు వ్యతిరేకంగా పోరాటానికి తుడుందెబ్బ ఆధ్వర్యంలో విస్తృతమైన కార్యాచరణ ను తీసుకోనుందని ఆదివాసీ లను విస్మరిస్తున్న పార్టీలకు ఆదివాసీలు దూరం ఉండాలని పిలునిచ్చారు.సమావేశం లో సిద్దబోయిన సంజీవ్,అలెం జంపయ్య,సిద్దబోయిన జీవన్, లక్ష్మీనారాయణ లు పాల్గొన్నారు.

## డీ టీ ఎఫ్ మండల కమిటీ ఎన్ని క అధ్యక్షులుగా చాట్లో పుట్ట య్య ప్రధాన కార్యదర్శిగా వాసం

*ప్రభాకర్ కొత్తగూడ జనవరి 25 ప్రభాతవార్త*

డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ కొత్తగూడ మండల శాఖ సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షులు చాట్ల పొట్టెయ్య అధ్యక్షతన నిర్వహిం చారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు నెల్లుట్ల. భాస్కర్ జిల్లా ఉపాధ్యక్షులు ఈసాల.లక్ష్మయ్య హాజరైనారు. వాసం ప్రభాకర్ ప్రధాన కార్యదర్శి నాలుగు సంవత్సరాల నివేదికను సమావేశంలో ప్రవేశపెట్టి నారు.సమావేశంలో పాల్గొన్న సభ్యులు నివేదికపై సమగ్రంగా చర్చించి నివేదిక బాగుందని మండల కమిటీ పని విధానం చాలా బాగా ఉందని ఏకాభిప్రాయపడ్డారు.నివేదికను ఏకాభిప్రాయంతో ఆమోదించారు.అనంతరం నూతన మండల కమిటీని జిల్లా అధ్యక్షులు ఎన్నికల అధికారిగా ఎన్ .భాస్కర్ మరియు ఎన్నికల పరిశీలకులుగా ఈ.లక్ష్మయ్య లు వ్యవహరించగా నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింద న్నారు.అధ్యక్షులుగా చాట్ల.పొట్టెయ్య ప్రధాన కార్యదర్శిగా వాసం. ప్రభాకర్ ఉపాధ్యక్షులుగా జాటోత్. జుమ్మెలాల్, ఈసం. ప్రమీల ,అజ్మీర. కోటేశ్వర్ కార్యదర్శులుగా ఎన్ .సుమన్, బీ దశరథ్ ,ఏలేంద్ర ,డి .సుధాకర్ మరియు జిల్లా కౌన్సిలర్ గా నెల్లుట్ల భాస్కర్, డి సరస్వతి,లక్కాకుల రమేష్, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా యాప బ్రహ్మయ్య,సభ్యులుగా ఎన్. కృష్ణమోహన్,విజయ,ప్రదీప్, అకాడమిక్ సెల్ ఇన్చార్జులుగా ఎ.రవీందర్ రెడ్డి, మండల.రాజ్ కుమార్, ఎండి పాషా మియా ,భానోత్ వెంకన్న లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం ఎన్ భాస్కర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల అన్ని బిల్లులను చెల్లించాలని, బకాయి పడ్డ డి ఏ లను విడుదల చేయాలని మరియు పిఆర్సి నివేదికను తెప్పించుకొని పిఆర్సి ని అమలు చేయాలని డిమాండ్ చేశారు



## సీతానగరం పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం

*గూడూరు జనవరి 25 ప్రభాతవార్త*

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం గూడూరు మండలం సీతానగరం పాఠశాలలో పేరెంట్ టీచర్ సమావేశం జరిగింది. అనంతరం జాతీయ ఓటర్ల దినోత్సవం ను జరిపి పిల్లలు వారి తల్లిదండ్రులు చే జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం పులి దేవేందర్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు ఓటు వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని, ఓటు వజ్రాయుధం లాంటిదని ఓటు విలువను గుర్తు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ కనబరచాలని, విద్యే అన్నిటికీ ఆధారం అని పిల్లలను ఇంటి దగ్గర బాగా చదివించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ శ్రీలత, తల్లిదండ్రులు తాటి సురేష్, సదయ్య, స్రవంతి,లక్ష్మి లు పాల్గొన్నారు

## ఉత్తమ బిఎల్ఓ గా లక్ష్మ య్య

*గూడూరు జనవరి 25 ప్రభాతవా ర్త*

మండలంలోని మట్టేవాడ గ్రామానికి చెందిన పంచాయతీ ఉద్యోగి



హరిబండి లక్ష్మయ్య ఉత్తమ బిఎల్ఓగా జిల్లాకలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఓటర్ల జాబితా తయారీకి సంబంధించిన విషయంలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన నేపథ్యంలో ఈ అవార్డు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

*కేసముద్రం, జనవరి 25, ప్రభాతవార్త*

వచ్చే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు కృషి చేయాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. కేసముద్రంలోని గణపతి గార్డెన్‌లో నిర్వహించిన కాంగ్రెస్‌పార్టీ మండల స్థాయి ముఖ్య నాయకుల విస్తృత సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోకి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించే విధంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. పార్టీ కార్యకర్తలందరు పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనే విధంగా నాయకులు వారిని ప్రోత్సహించాలని, తగిన గుర్తింపు, గౌరవం ఇవ్వాలని కోరారు. పార్టీ కొరకు కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ శ్రేణులందరూ సమన్వయంతో పని చేయాలని, ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కలిగించాలని కోరారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేయాలన్నారు. ఇందుకోరకు నాయకులంతా కార్యకర్తలకు తగిన దిశానిర్దేశం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, ప్రాంతీయ అథారిటీ సభ్యుడు రావుల మురళి, పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డిలతో పాటు కదిరె సురేందర్, వసంతరావు, ఓలం రమేష్, అయూబ్‌ఖాన్, నారాయణరెడ్డి, విజయ, గ్రామ కమిటీల అధ్యక్షులు, పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్‌నాయకులు పాల్గొన్నారు.






## ఉప్పరపల్లి పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం

*కేసముద్రం, జనవరి 25, ప్రభాతవార్త*

మండలంలోని ఉప్పరపల్లి లాల్‌బహదూర్ పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయుల అవతారమెత్తి తమ కింది తరగతుల విద్యార్థులకు



పాఠాలు బోధించారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి పాఠశాల ఉపాధ్యాయులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో కరస్పాండెంట్ జోగు డాంగయ్య మాట్లాడుతూ విద్యాభోధనలో ప్రతినిత్యం ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని స్వయంగా గుర్తించిన విద్యార్థులు ఆ స్ఫూర్తితో కష్టపడి చదవి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శారద, స్పందన, కల్పన, సౌమ్య, స్వాతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హోప్ ఐలాండ్‌లో దుస్తుల వితరణ

*కేసముద్రం, జనవరి 25, ప్రభాతవార్త*

తమ సంస్థ ఆధ్వర్యంలో మన్యంలో మహా ఘనుడు కార్యక్రమంలో భాగంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు కేసముద్రంకు చెందిన పిడిఎస్‌ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు బనిశెట్టి వెంకటేష్,



విజయ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ సమీపంలో సముద్రంలో ఉన్న హోప్ ఐలాండ్‌ను సందర్శించి అక్కడి పేద ప్రజలకు టీ షర్టులు, చీరలు, ఇతర దుస్తులు అందజేసినట్లు తెలిపారు. కాకినాడ షిప్‌యార్డు నుండి సముద్రంలో 15 కిలోమీటర్ల దూరంలో ఈ దీవి ఉంటుందని, అక్కడ నివాసం ఉన్న సుమారు వంద నిరుపేద కుటుంబాలు అసౌకర్యాల నడుమ జీవనాన్ని గడుపుతున్నాయని తెలిపారు. తమ సందర్శన సందర్భంగా ఆ కుటుంబాలకు విద్య, పారిశుద్యం గురించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్శనలో పెద్దడ యోహాన్, పి జాకబ్, శామ్యుల్‌కింగ్, అరవింద్, రాజు, బాలయేసు, రాజు, ఇస్సాకు, సీమోను, రవి, తిమోతు, రూబెన్, ప్రవీణ్, జోసెఫ్ పాల్గొన్నారని తెలిపారు.

## విద్యార్థులకు యూనిఫామ్ పంపిణి

*గూడూరు, జనవరి 25, ప్రభాతవార్త*

మండలంలోని సీతానాగారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణి చేసారు. అదేవిధంగా జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదలల గురించి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పులి దేవేందర్, కొమ్ములవంచ, జెహెచ్‌తండా హెచ్ఎంలు శ్రీనివాస్, రాజమౌళి, వైద్య సిబ్బంది రమ్య, కవిత, అంగన్వాడి టీచర్ శ్రీలత, హెల్పర్ వీరమ్మ పాల్గొన్నారు.



## గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు పథకాల ప్రారంభం

### వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన రాష్ట్ర ముఖ్య కార్యదర్శి



**మహబూబాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:**
గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారు జిల్లాల కలెక్టర్‌లతో మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్‌కార్డుల జారీ పథకాలను లాంచనంగా ప్రతి మండలం, గ్రామంలో ప్రారంభించాలన్నారు. ప్రతి మండలంలో 250 నుండి 400వరకు ఇండ్లు ఉన్న గ్రామాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ గ్రామాలను ఎంపిక చేయాలన్నారు. ఎంపిక చేసిన గ్రామాల్లో మధ్యాహ్నం 1గంటకు పథకాలను అధికారింగా మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ప్రారంభించాలన్నారు. సదరు గ్రామాల్లో అర్హులైన వారికే లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. నూతన రేషన్‌కార్డుల జారి తహశీల్దారు బృందం, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపిడివో బృందం, రైతు భరోసా జాబితాను మండల వ్యవసాయ అధికారి బృందం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ఎంపివో బృందం పరిశీలించి ఆ జాబితాల్లో అర్హులు మాత్రమే ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ మండల ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నాలుగు సంక్షేమ పథకాలపై సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అధనపు కలెక్టర్‌లు లెనిన్ వత్సల్‌టొప్పొ, కె.వీరబ్రహ్మచారి, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు ప్రజల చేతిలో వజ్రాయుధం..

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :**
ఓటు హక్కు ప్రజల చేతిలో వజ్రాయుధం లాంటిదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఓటరు అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని నూతనంగా ఓటు హక్కు పొందిన యువ ఓటర్లకు గుర్తింపు కార్డులు, వయోవృద్ధులైన ఓటర్లుకు సన్మానం, ఓటుహక్కు వినియోగంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన, డ్రాయింగ్, వకృత్వ పోటీల్లో విజేతలకు, అలాగే ఎన్నికల విధుల్లో ప్రతిభ కనబరిచిన అధికారులకు బి.ఎల్.ఓ లకు ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ప్రజా స్వామ్య వ్యవస్థ పదిలంగా ఉండాలన్నా, ప్రజల గొంతుకలు వినపడాలన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవడం తప్పని సరి అని తెలిపారు. ప్రజాస్వామ్య భవిష్యత్తును నిర్ణయించే ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలకు ఓటు హక్కు ప్రాధాన్యత ను తెలిపేందుకు జిల్లాలో అనేక ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అంతకు ముందు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం నుండి జయ శంకర్ విగ్రహం వరకు నిర్వహించిన ఓటరు అవగాహన ర్యాలీని అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో టీఎస్సెస్ కళాకారులు ఓటు హక్కు వినియోగంపై ఆట పాటలు ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డిఓ రవి, తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలి

### రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖామంత్రి కొండా సురేఖ

పోచమ్మ మైదాన్ నుండి ఎం జి ఎం ఆసుపత్రి వరకుద్విచక్ర వాహన ర్యాలీ సిపి అంబర్ కిషోర్ ఝూతో కలసి ప్రారంభించిన మంత్రి.

స్వయంగా ద్విచక్ర వాహనాన్ని నడిపిన మంత్రి సురేఖ



**వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త**
రోడ్డు భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండ సురేఖ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా శనివారం వరంగల్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో వరంగల్ లోని పోచమ్మ మైదానం నుండి ఎం జి ఎం ఆసుపత్రి వరకు నిర్వహించిన రెండు కిలోమీటర్ల ద్విచక్ర వాహన ర్యాలీ ను వరంగల్ పోలిసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝూతో కలసి మంత్రి ప్రారంభించారు. స్వయంగా మంత్రి కొండా సురేఖ ద్విచక్ర వాహనాన్ని నడిపారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధుల కు హెల్మెట్ లను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రోడ్డు భద్రతా నియమాలయాల పై అవగాహన కల్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రోడ్డు పై ప్రయాణించేటప్పుడు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పకుండా ధరించాలని, మద్యం సేవించి వాహనాలను నడపవద్దని, వాహనం నడిపే క్రమంలో సీట్ బెల్ట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని తెలియజేశారు. ప్రమాదాలు ఎక్కువ శాతం ప్రజల నిర్లక్ష్యం తోనే జరుగుతాయని, వాటిని తగ్గించేందుకు ప్రతి వాహనదరుడు కృషిచేయాలని సూచించారు. ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్న వారు నిండు ప్రాణాలను కోల్పోతుండగా, వారి కుటుంబాలకు కూడా తీరని నష్టం కలుగుతున్నదని అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, చిన్నచిన్న సరదాలకు పోయి నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు తీరని శోకం మిగిల్చవద్దని హితవు పలికారు. రోడ్డు దుర్ఘటనలలో అత్యధికంగా ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నారని, ఎంతోమంది క్షతగాత్రులుగా మారుతున్నారని అన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే దాదాపు 90 శాతం వరకు ప్రాణాపాయం బారి నుండి తమను తాము కాపాడుకునేందుకు ఆస్కారం ఉంటుందని సూచించారు. ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించడాన్ని అలవాటుగా చేసుకోవాలని, దీనిని కనీస బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ప్రమాదాల నియంత్రణ కోసం వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ, నిబంధనల మేరకు జరిమానాలు విధించడం వంటివి చేస్తున్నప్పటికీ, ఎవరికివారు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించినప్పుడే ప్రమాదాలకు కళ్లెం వేయవచ్చని సూచించారు. హెల్మెట్ల వినియోగం అత్యావశ్యకం, సురక్షితం అనే విషయాన్ని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు. సిపి అంబర్ కిషోర్ ఝూ మాట్లాడుతూ జిల్లా పోలీసు, రవాణా వ్యవస్థ వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ, వరంగల్ ఎ సి పి నందిరాం నాయక్, ఎం జి ఎం సూపరింటెండెంట్ మురళి, నెహ్రు యువ కేంద్ర అధికారి అన్వేష్, పోలీస్ శాఖ, సంబంధిత శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ నోట్లను విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

### ఒక లక్షకు నాలుగు రెట్లు అధికంగా నకిలీ నోట్లు అందజేస్తామని మోసం

### నకిలీ నోట్ల విక్రయాలకు పాల్పడతున్న ఎనిమిది మంది ముఠా



సభ్యులను అరెస్టు చేసిన కేయూసి పోలీసులు

వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝ

**వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త**
ఒక లక్షకు నాలుగు రెట్లు నకిలీ నోట్లు అధికంగా ఇస్తామని నమ్మబలికి మోసం చేస్తున్న ముఠాను వరంగల్ కేయూ పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుండి భారీ మొత్తంలో అసలు నోట్లు 38లక్షల 84వేల రూపాయలతో పాటు, 21లక్షల రూపాయల నకిలీ నోట్లు, నకిలీ నోట్ల ముద్రణకు అవసరమైన తెల్లకాగితాలు, ఒక కారు, ఆటో, తొమ్మిది సెల్‌ఫోన్ల పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో: 1) మణికాల కృష్ణ, 57 సంవత్సరాలు, గ్రామం మోరంపల్లి బంజర గ్రామం, బూర్గంపాడు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, 2) ఎర్రగొల్ల శ్రీనివాస్ 36 సంవత్సరాలు, కేశవాపూర్ గ్రామం, ఎల్కతుర్తి మండలం, హనుమకొండ జిల్లా 3) బిజిని వేముల వెంకటయ్య, 57 సంవత్సరాలు, కుర్వపేట, వేల్పనూరు గ్రామం, కర్నూలు జిల్లా, 4) దరావ్సోత్ శ్రీను, 45 సంవత్సరాలు, నక్రిపేట తండా బుర్గాంపాడ్ మండల్, భద్రాద్రి కొతాగుడెం జిల్లా, 5) తేజావత్ శివ, 34 సంవత్సరాలు, నక్రిపేట తండ బూర్గంపాడు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, 6) గుగ్లోత్ వీరన్న, 26 సంవత్సరాలు, ముకమామిడి గ్రామం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముల్కలపల్లి మండలం 7) ఉడుతా మల్లేష్, 26 సంవత్సరాలు, , , కేశవాపూర్ గ్రామం, ఎల్కతుర్తి మండలం, హనుమకొండ జిల్లా.8) ఎర్రగొల్ల అజయ్, 25 సంవత్సరాలు, పెద్దపాపయ్యపల్లి గ్రామం, హుజూరాబాద్ మండలం ఇప్పుడు ఎల్కతుర్తి మండలం కేశవాపూర్ గ్రామం, హనుమకొండ జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.

ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన ప్రధాన నిందితుడు మణికాల కృష్ణ గొర్రెల వ్యాపారం నిర్వహించేవాడు. ఈ వ్యాపారం ద్వారా నిందితుడికి వచ్చే ఆదాయం తన అవసరాలకు సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలని ఓ స్కెచ్ వేసాడు. ఈ ప్లాన్‌లో భాగంగా నిందితుడు ప్రధానంగా గొర్రెల వ్యాపారం ద్వారా పరిచమయిన వ్యక్తులతో తనకు అడవిలో డబ్బులతో కూడిన డ్రమ్ము దొరికిందని అందులోని డబ్బు వినియోగిస్తే తన కుటుంబంలో ఆరోగ్య సమస్యలు లేదా ఇతర సమస్యలు ఎదురౌవుతున్నాయని నమ్మించేవాడు. తనకు ఎవరైన ఒక లక్ష రూపాలు ఇస్తే వారికి అ డ్రమ్ములోని డబ్బు రెండిరతలు ఇస్తానని, అలాగే ఒక లక్ష ఇస్తే నాలుగు రెట్లు అధికంగా నకిలీ నోట్లను ఇస్తానని నమ్మించేవాడు. ఇదే తరహాలో నిందితుడు రెండవ నిందిత్కుడైన హనుమకొండ జిల్లా కేశవాపూర్ గ్రామానికి చెందిన ఎర్రగొల్ల శ్రీనివాస్‌తో పరిచయం కావడంతో ప్రధాన నిందితుడు శ్రీనివాస్ వద్ద తాను అనుకున్న ప్లాన్‌ను అమలు చేసాడు. ప్లానులో భాగంగా పాల్వంచ అడవిలో ముందుగా అసలు, నకిలీ రూపాయల నోట్లతో భద్రపర్చిన డ్రమ్ము నుండి అసలు ఐదు వందల రూపాయాల నొట్ల కట్టను ప్రధాన నిందితుడు శ్రీనివాస్‌కు చూపించడంతో అవి అసలు నోట్లని నమ్మిన శ్రీనివాస్ పదిలక్షల అసలు నోట్లగాను ఇరువై లక్షల రూపాయలు అలాగే ఐదు లక్షల అసలు నోట్లకు ఇరువై లక్షల రూపాయల నకిలీ నోట్లు మార్చిడి చేసుకొనేందుకు నిందితుల ఇద్దరి మద్య అంగీకారం కుదిరింది. కాని తనకు డబ్బును హనుమకొండకు తీసుక వచ్చి అందజేస్తేనే నేను ఈ ఒప్పందానికి అంగీకరిస్తానని నిందిత్కుడైన శ్రీనివాస్ ప్రధాన నిందితుడుకి షరతు పెట్టడంతో ఇందుకు ప్రధాన నిందితుడు అంగీకరించినాడు.

నిందితుల ఇద్దరు మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం ప్రధాన నిందితుడు ప్రస్తుతం అరెస్టు చేసిన మరో నలుగురు నిందితులతో కారులో నిన్నటి రోజున కేయూసి అవుటర్ రింగ్‌రోడ్డుపై పెగడపల్లి క్రాడ్ రోడ్ల వద్దకు చేరుకోగా అప్పటికే అక్కడే వున్న శ్రీనివాస్ మరో ఇద్దరు నిందితులతో కల్సి అసలు డబ్బుతో పాటు నకిలీ నోట్లను మార్చిడి చేసుకుంటున్న తరుణంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు నిందితులు అనుమానస్పదంగా కనిపించడంతో పోలీసులు ఈ ముఠా సభ్యులందరిని అదుపులోకి తీసుకొని వారి వద్ద వున్న బ్యాగులు, కారులో తనీఖీ చేయడంతో పెద్ద మొత్తంలో అసలు నగదుతో పాటు, నకిలీ నోట్లతో పాటు నకిలీ నోట్ల ముద్రణకు అవసరమైన తెల్లకాగితాలను గుర్తించిన పోలీసులు వారిని అదుపులోని తీసుకోని విచారించగా నిందితులందరు నేరాన్ని అంగీకరించారు. ప్రధాన నిందితుడు ఇదే తరహాలో మరో మిత్రుడి తో కల్సి తెల్ల కాగితాలపై ఐదు వందల రూపాయల నోటు ముద్రించి పలు మార్లు విక్రయిస్తూ పోలీసులకు చిక్కడంతో సత్తుపల్లి, వి.యం.బంజర, లక్ష్మీదేవి పేట పోలీస్ స్టేషన్‌ల్లో ప్రధాన నిందితుడిపై కేసులు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు.

నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కబరిచిన ఏసిపి దేవేందర్ రెడ్డి, కేయూసి ఇన్స్‌స్పెక్టర్ రవి కుమార్, ఎస్.ఐ మాధవ్, హెడ్‌కానిస్టేబుల్ నర్సింగ్ రావు, కానిస్టేబుళ్ళు శ్యారాజు, సంజీవ్, సంపత్, హోంగార్డ్ రాజేందర్‌లను పోలీస్ కమిషనర్ అభినందించారు.

